20. 3. 2026

# వెలుతురు

VELTHURU TELUGU DAILY

బుధవారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 283 , పేజీలు : 12 వెల:రూ.5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper

# ఆ వార్నింగ్....
# కాంగ్రెస్ సీనియర్లకే

- ఆ పార్టీ సీనియర్లందరినీ తొక్కుకుంటూ సీఎం పదవి తెచ్చుకున్న వ్యక్తి రేవంత్ రెడ్డి
- అసమ్మతి పేరుతో మీటింగ్ లు పెడితే తొక్కుతాననే వార్నింగ్ ఇస్తున్నట్లుంది
- రేవంత్ భాషను చూసి ప్రజలు అసహ్యించుకునే పరిస్థితి
- బీఆర్ఎస్ నేతల భాష కూడా అట్లనే ఉంది
- వాళ్లు 6 గ్యారంటీలపై నిలదీయరు... బీఆర్ఎస్ అవినీతిపై కాంగ్రెస్ చర్యలు తీసుకోదు
- ఇద్దరి మధ్య ఉన్న లోపాయికారీ ఒప్పందమిది
- "వందేమాతరం"ను బహిష్కరిస్తే చర్యలేవి?
- జాతీయ గేయాన్ని అవమానించినా మీకు పట్టదా?
- శాసనసభ గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత స్పీకర్ కు లేదా?
- ముఖ్యమంత్రి, మంత్రులు ఎందుకు స్పందించడం లేదు?
- బీజేపీ అధికారంలో ఉంటే... ఎంఐఎం సభ్యులను కటకటాల్లోకి పంపేవాళ్లం
- ఇప్పటికే ఎమ్మెల్యేల ఫిరాయింపులపై స్పీకర్ ఇచ్చిన తీర్పుతో శాసన వ్యవస్థపై ప్రజల్లో చులకన ఏర్పడింది
- చేతగాని దమ్ములేని కాంగ్రెస్ ప్రభుత్వం ఉండటంవల్లే శాసనసభ గౌరవం మంటకలుస్తోంది
- పరాభవ నామ సంవత్సరం 'విజయానికి పునాది' కావాలని ఆకాంక్షించిన కేంద్ర మంత్రి

*ఒక్కొక్కరినీ తొక్కుకుంటూ సీఎం సీట్లోకి వచ్చానంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తనదైన శైలిలో వ్యాఖ్యానించారు. "కాంగ్రెస్ పార్టీలో ఎంతో మంది సీనియర్ నాయకులున్నరు. వాళ్లందరినీ తొక్కుకుంటూ వెళ్లి సీఎం పదవి తెచ్చుకున్నడు. ఈ మధ్య కొంతమంది సీనియర్లు అసమ్మతి మీటింగ్ లు పెడుతున్నరు. వాళ్లను ఉద్దేశించే సీఎం ఆ వార్నింగ్ ఇచ్చినట్లుంది" అని అన్నారు. ప్రజలు ఆశీర్వదిస్తే గెలిచి సీఎం పదవిలోకి వచ్చానని చెబితే అందరూ హర్షిస్తారే తప్ప ఈ తొక్కుకుంటూ పదవుల్లోకి వస్తామనడం ఏమిటో ఆయనే సమాధానం చెప్పాలన్నారు. రాహుల్ గాంధీ సైతం తొక్కుకుంటూ వస్తున్న రేవంత్ రెడ్డిపైనే ఆధారపడి ఐదు రాష్ట్రాల ఎన్నికల బాధ్యతలను అప్పగించారని అన్నారు. ఆ ఎన్నికల్లో సర్వేల దగ్గర నుండి పైసలు సమకూర్చే వరకు అన్ని బాధ్యతలు రేవంత్ రెడ్డికే అప్పగించారని, ఇదే విషయంపైనే మొన్న ఢిల్లీ వెళ్లి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పెద్దలతో చర్చించారని చెప్పారు. సీఎం వాడుతున్న భాషను చూసి జనం అసహ్యించుకుంటున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ నేతల భాష సైతం అట్లాగే ఉందని, రెండు పార్టీల మధ్య లోపాయికారీ ఒప్పందం ఉందన్నారు. అందులో భాగంగానే కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీలపై బీఆర్ఎస్ నేతలు నిలదీయడం లేదని, బీఆర్ఎస్ నేతల అవినీతిపై కాంగ్రెస్ చర్యలు తీసుకోవడం లేదని అన్నారు.*



**కరీంనగర్ వెలుతురు మార్చి 19:**
గురువారం రోజున కరీంనగర్ కు వచ్చిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ శ్రీ పరాభవ నామ సంవత్సరం సందర్భంగా మహాశక్తి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చైతన్యపురిలోని తన నివాసంలో మీడియాతో, స్థానిక నేతలతో కలిసి ఉగాది వేడుకల్లో పాల్గొన్నారు. వారితో కలిసి ఉగాది పచ్చడి సేవించారు. భక్షాలు, పులిహోర ఆరగించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు.

**ముఖ్యాంశాలు....**
హిందు బంధువులందరికీ, దేశ, విదేశాల్లోని తెలుగు ప్రజలందరికీ శ్రీ "పరాభవ" నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు. పరాభవ అంటే... మనలోని అహంకారాన్ని, చెడు ఆలోచనలను ఓడించి విజయానికి పునాది వేసేది. మీ అందరికీ

2 లో..



## తెలంగాణ ప్రజలకు, కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు పరభావ ఉగాది నామ సంవత్సర శుభాకాంక్షలు

- పంచాంగ శ్రవణం..
- గాంధీ భవన్‌లో మహేశ్ కుమార్ గౌడ్ టీపీసీసీ అధ్యక్షులు

**హైదరాబాద్ వెలుతురు మార్చి 19:**
తెలంగాణ ప్రజలకు, కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు పరభావ ఉగాది నామ సంవత్సర శుభాకాంక్షలు. పంచాంగ శ్రవణం.. గాంధీ భవన్ లో మహేశ్ కుమార్ గౌడ్ టీపీసీసీ అధ్యక్షులు తెలంగాణ ప్రజలకు అన్ని రంగాలలో మేలు జరగాలి. ప్రజలు సుఖ శాంతులతో ఉండేలా భగవంతులు ఆశీస్సులు ఉండాలి.. రెండేళ్ల క్రితం రాష్ట్రంలో ప్రజల.మద్దతు తో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది.. ఏఐసీసీ నాయకులు ఖర్గే గారు, సోనియాగాంధీ గారు రాహుల్ గాంధీ గారి కృషితో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారు మంత్రులు అంత ఎంతో శ్రమించి ఒక అద్భుతమైన పాలన అందిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. పరాభవ నామ సంవత్సరంలో ఎవరు ఎవర్ని పరాభవం చేయకుండా అంత కలిసి కట్టుగా సుఖ శాంతులతో ఉండాలని ఆశిస్తున్నా... ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ప్రజలకు అందే విదంగా అర్హులైన వారి లబ్ధి పొందే విదంగా కాంగ్రెస్ నాయకులు కృషి చేయాలి..

## మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

- క్వింటాలుకు 2400 మద్దతు ధరతో కొనుగోలు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలి
- రాష్ట్ర ప్రభుత్వానికి తెలంగాణ రైతు ఐక్యవేదిక విజ్ఞప్తి
- శేర్ నర్సారెడ్డి తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు

**హైదరాబాద్ వెలుతురు మార్చి 19:**



మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను తక్షణమే ప్రారంభించి క్వింటాలుకు 2400 రూపాయల మద్దతు ధరతో కొనుగోలు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన మొక్కజొన్న పంట చేతికొచ్చినప్పటికీ కోనుగోలు కేంద్రాలను అధికారులు సకాలంలో ఏర్పాటు చేయకపోవడంతో ఇదే అదనుగా భావించి ప్రైవేట్ వ్యాపారులు, దళారులు, పౌల్ట్రీ నిర్వాహకులు గ్రామాల్లో రైతుల వద్ద నుంచి మొక్కజొన్నను

2 లో..



# ప్రజా పాలన రైతు సంక్షేమం

- రైతు ఉత్సవాలకు సీఎం, డిప్యూటీ సీఎంలకు ఆహ్వానం.
- 22న రైతు భరోసా నిధుల విడుదల
- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు

**హైదరాబాద్, జూబ్లీహిల్స్ వెలుతురు మార్చి 19:**
రాష్ట్రంలో రైతులకు మరింత ప్రాధాన్యం ఇస్తూ ప్రభుత్వం చేపడుతున్న "ప్రజా పాలనలో రైతు ఉత్సవాలు" కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్కలను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. ఈ నెల 19 నుంచి 22 వరకు నాలుగు రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న ఈ రైతు ఉత్సవాలు వ్యవసాయ రంగంలో ప్రభుత్వ ప్రాధాన్యాన్ని ప్రతిబింబించేలా ఉంటాయని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. రైతు సంక్షేమం, వ్యవసాయ అభివృద్ధి, పంటల ఉత్పత్తి పెంపు వంటి అంశాలపై అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని తెలిపారు.

22న రైతు భరోసా నిధుల విడుదల...
రైతు ఉత్సవాల ముగింపు సందర్భంగా ఈ నెల 22న ప్రభుత్వం రైతు భరోసా నిధులను విడుదల చేయనున్నట్లు మంత్రి తుమ్మల వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి హాజరవుతారని ఆయన తెలిపారు. రైతుల ఖాతాల్లో నేరుగా నిధులు జమ చేయడం ద్వారా వ్యవసాయ పెట్టుబడులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని పేర్కొన్నారు.

ప్రజా పాలన రైతు సంక్షేమం....
ప్రజా పాలనలో రైతును కేంద్రబిందువుగా ఉంచి

2 లో..

# స్వయంగా ఆయిల్ పామ్ సాగు చేసి మంచి ఫలితాలు సాధించా







**సిద్దిపేట జిల్లా వెలుతురు మార్చి 19:**
స్వయంగా ఆయిల్ పామ్ సాగు చేసి మంచి ఫలితాలు సాధించానని, మొదటి రెండు సంవత్సరాల్లో అంతర్ పంటల సాగు చేసుకోవచ్చని ,ఫామ్ ఆయిల్ పంట సాగు ను పరిశీలించడానికి సంస్థలు, సాంకేతిక మిషనరీ వస్తున్నాయని రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తెలిపారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట్టలో ఏర్పాటు చేసిన ఆయిల్ ఫ్యాక్టరీ ప్రాంగణంలో గురువారం నిర్వహించిన ప్రజా పాలనలో రైతు ఉత్సవాలు కార్యక్రమాన్నిరాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు, పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, పార్లమెంట్ సభ్యుడు రఘునందన్ రావు, సిద్దిపేట

2 లో..

## నా పోరాటం ముగ్గురిపైనే - కవిత

**హైదరాబాద్ వెలుతురు మార్చి 19:**
తెలంగాణ రాజకీయాల్లో సరికొత్త అధ్యాయానికి తెరలేపుతున్న జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, తన రాజకీయ అజెండాను స్పష్టం చేశారు. బంజారాహిల్స్‌లోని జాగృతి కార్యాలయంలో నిర్వహించిన ఉగాది వేడుకల్లో ఆమె చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారాయి. తన పోరాటం ఎవరితోనో కాదని.. "డాడీ (కేసీఆర్), మోడీ (పీఎం నరేంద్ర మోడీ), చిన్నమోడీ (కేటీఆర్)" లపైనేనని ఆమె సంచలన ప్రకటన చేశారు. బీఆర్ఎస్ పార్టీతో

2 లో..



## వైభవంగా 'తెలంగాణ గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్ 2025' కార్యక్రమం

**హైదరాబాద్ వెలుతురు మార్చి 19:**
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన 'తెలంగాణ గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్ 2025' పురస్కారాల ప్రదానోత్సవం హైదరాబాద్‌లో అంగరంగ వైభవంగా జరిగింది. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని మార్చి 19, గురువారం సాయంత్రం హైటెక్స్ కన్వెన్షన్ సెంటర్‌లో ఈ కార్యక్రమాన్ని

2 లో..



## మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

మద్దతు ధర కంటే తక్కువ ధరకే 1600 నుండి 1900 రూపాయల వరకే దళారులు కొనుగోలు చేస్తుండడంతో రైతులు నిట్ట నిలువునా దోపిడీకి గురవుతుండడంతో రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారనీ తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రైతుల ఇబ్బందులను,ఆర్థిక నష్టాలను దృష్టిలో ఉంచుకొని మార్క్ ఫెడ్ ద్వారా మొక్క జొన్న కోనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేసి 2400 మద్దతు ధరతో కొనుగోలు చేసి మొక్కజొన్న రైతులను ఆదుకునేందుకు సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావులు తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి విజ్ఞప్తి చేశారు.

## స్వయంగా ఆయిల్ పామ్ సాగు చేసి మంచి ఫలితాలు సాధించా

శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఉద్యానవన, పట్టుపరిశ్రమ, మత్స్య, విత్తనాభివృద్ధి సంస్థ, చేనేత ,జౌళి శాఖలతో పాటు వివిధ వ్యవసాయ ఉత్పత్తుల సంస్థలు, విజయ డైరీ, వ్యవసాయ యాంత్రికరణ సంస్థలస్టాళ్లను ప్రారంభించి పరిశీలించారు. ఈ సందర్భంగా శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగు కోసం కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వం నుండి రైతులకు 4200 సబ్సిడీ అందించడం జరుగుతుందని, ఇందు కోసం ఆయిల్ ఫెడ్ అధికారుల వద్ద నమోదు చేసుకోవాలని తెలిపారు. ఆయిల్ దిగుమతి చేసుకునే అవకాశం లేకుండా పంటను సాగు చేయాలని సూచించారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భావం కొరకు స్వర్గీయ ప్రొఫెసర్ జయశంకర్, గడ్డం వెంకటస్వామి కన్నకలలు కళ్ళ ముందు ఎలా నిజమయ్యాయో అదేవిధంగా తుమ్మల నాగేశ్వరరావు ఫార్మాయిల్ కంపెనీ కలలు నిజమయ్యాయని అన్నారు. రైతులు ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఆయిల్ పామ్ సాగుకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. ఇప్పటికే నుండి 3 వెల ఎకరాల వరకు ఆయిల్ పామ్ సాగు చేయించడం జరిగిందని, పంట సాగు చేసే 4 సంవత్సరాలు రైతులను ఆదుకునేలా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేస్తుందని అన్నారు. ప్రతి రైతు పంటను సాగు చేసే అవకాశం ఉందని, రైతులు సాగు భూమి ఎంతుంటుందో దానిలో ఆయిల్ఫార్మ్ పంటను సాగు చేయాలని సూచించారు. అనంతరం మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ, రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. తెలంగాణ రైతాంగానికి ఆయిల్ పామ్ పంట కీలక ఆదాయ వనరుగా మారిందన్నారు. అకాల వర్షాలు, కోతులబెడద, దొంగల భయం లేకుండా ఆయిల్ పామ్ భరోసానిస్తోందని, ఎకరానికి రూ.51 వేల వరకు సబ్సిడీ అందిస్తున్న ఏకైక పంట ఇదేనని పేర్కొన్నారు.ఆయిల్ పామ్తో పాటు అంతర పంటలు కూడా సాగు చేసుకోవచ్చని, మొదటి మూడు సంవత్సరాల్లో రైతులకు ఎటువంటి ఇబ్బందులు ఉండవని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో సుమారు 3 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు జరుగుతుండగా, రాబోయే మూడేళ్లలో మరింత విస్తరణకు కృషి చేస్తున్నామని చెప్పారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అదేవిధంగా, నర్మెట్ట ఆయిల్ ఫ్యాక్టరీ చరిత్రాత్మక ప్రాజెక్ట్గా నిలుస్తుందని, ఇక్కడ బయట నుంచి విద్యుత్ తెచ్చుకోవాల్సిన అవసరం లేకుండా ఇక్కడే 4 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతుందని, అవసరమైతే ప్రభుత్వానికి సరఫరా చేయగలమన్నారు. సిద్దిపేటలో రిఫైనరీ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు.మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ రాష్ట్రంలో పంట మార్పిడి అవసరమని, రైతులు ఆదాయపరంగా బలపడే పంటలను ఎంచుకోవాలని సూచించారు. రైతులకు అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు కీలకమని. ప్రభుత్వం రైతుల అభ్యున్నతికి కృషి చేస్తోందని, రుణమాఫీ వంటి పథకాల ద్వారా రైతులకు మద్దతు అందిస్తోందన్నారు.మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ పంటను అధికంగా ప్రోత్సహిస్తున్న తుమ్మల నాగేశ్వరరావు ఆయిల్ ఫామ్ కురియన్ అని అన్నారు.150 స్టాళ్లతో నిర్వహిస్తున్న రైతు ఉత్సవాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. 22 న ముఖ్యమంత్రి రానున్నారని తెలిపారు. ఈ ఫ్యాక్టరి ద్వారా గంటకు 120 టన్నులను క్రషింగ్ చేసే సామర్థ్యం ఉందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆయిల్ ఫామ్ సాగును ప్రోత్సహిస్తున్నాయని, దేశానికి వెన్నముకైన రైతు ఆయిల్ పామ్తో పాటు ఇతర పంట సాగుపై కూడా అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. సిద్దిపేట కన్నా ఎక్కువ హుస్నాబాద్ నియోజకవర్గంలో ఆయిల్ పామ్ సాగు విస్తరణకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతుల సంక్షేమానికి అందరూ కృషి చేస్తున్నారని తెలిపారు. పార్లమెంట్ సభ్యుడు రఘునందన్ రావు మాట్లాడుతూ, ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతులకు కేంద్ర ప్రభుత్వం నాలుగేళ్లపాటు ప్రతి సంవత్సరం ఎకరానికి రూ.4200 ఆర్థిక సహాయం అందిస్తోందన్నారు. ఈ పంట రైతులకు స్థిరమైన ఆదాయాన్ని అందిస్తుందని, దుబ్బాక నియోజకవర్గంలో మొదటి ఆయిల్ ఫామ్ పంటను వేసింది తానేనని పేర్కొన్నారు.సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్ట్ పూర్తి అయిన తరువాత ఈ ప్రాంతంలో తేమ శాతం పెరిగి ఆయిల్ పామ్ సాగుకు అనుకూల పరిస్థితులు ఏర్పడ్డాయని తెలిపారు. సిద్దిపేట నియోజకవర్గంలో పంచుకున్నది భాగ్యలక్ష్మి 2021 జూన్ 5న మొదటి మొక్కలు నాటినట్లు గుర్తుచేశారు. సిద్దిపేట జిల్లాలో 50 వేల ఎకరాలలో ఆయిల్ ఫామ్ పంటలు పండించాలనేది తన కోరిక అని, ప్రభుత్వం మారిన ఈ ఫ్యాక్టరీ నిర్మాణాన్ని ఆపకుండా పూర్తి చేసేందుకు కృషి చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు కృతజ్ఞతలు అని, ఖమ్మం రైతుల లాగే సిద్దిపేట రైతులు కూడా అభివృద్ధి చెందేలా రైతులందరూ ఆయిల్ ఫామ్ పంటలు వేసుకోవాలని అన్నారు. ఈ పరిశ్రమను అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేయాలని ఆకాంక్షించారు.దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ పంట దిగుబడి కి వచ్చే ఐదు సంవత్సరాలలోపు ప్రభుత్వం రైతులను ఆర్థికంగా ఆదుకోవాలని అన్నారు.ఈ సందర్భంగా ఆదర్శ రైతు భాగ్యలక్ష్మి తమ అనుభవాలను పంచుకున్నారు. అనంతరం అతిథులు ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీలో తిరిగి ఆల్ఫా ఫ్యాక్టరీ పనితీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్సీలు దేశపతి శ్రీనివాస్, వంటేరు యాదవ రెడ్డి, ఆయిల్ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి, ప్రిన్సిపల్ సెక్రెటరీ సురేంద్రమోహన్, జిల్లా కలెక్టర్ కె. హేమావతి, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, జిల్లా వ్యవసాయ అధికారి సరూపారాణి, జిల్లా ఉద్యానవన అధికారి సువర్ణ, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆయిల్ ఫెడ్ అధికారులు, అధిక సంఖ్యలో రైతులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

## నా పోరాటం ముగ్గురిపైనే - కవిత

తనకు ఉన్న అంతర్గత విభేదాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ తమకు అనుకూలంగా మార్చుకోవాలని చూస్తున్నట్టు కవిత మండిపడ్డారు. తన రాజకీయ ప్రయాణం స్వతంత్రంగా ఉంటుందని, ఎవరికీ అడ్వాంటేజ్గా మారబోనని ఆమె స్పష్టం చేశారు. “మంచి ముహూర్తం చూసుకుని పార్టీని ప్రారంభిస్తా.. అప్పుడే నా లక్ష్యాలను ప్రజల ముందు ఉంచుతాను“ అని ఆమె అన్నారు. మరోవైపు, కొత్త పార్టీ రిజిస్ట్రేషన్లో జరుగుతున్న జాప్యంపై కవిత దాఖలు చేసిన పిటిషన్పై ఢిల్లీ హైకోర్టు నేడు సానుకూల తీర్పునిచ్చింది. ‘తెలంగాణ ప్రజా జాగృతి‘ (ప్రాజీ) పేరుతో దాఖలైన దరఖాస్తుపై వీలైనంత త్వరగా నిర్ణయం తీసుకోవాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని కోర్టు ఆదేశించింది. దీంతో పార్టీ అధికారిక ప్రకటనకు ఉన్న సాంకేతిక అడ్డంకులు దాదాపు తొలగిపోయినట్లేనని విశ్లేషకులు భావిస్తున్నారు.

## వైభవంగా ‘తెలంగాణ గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్ 2025‘ కార్యక్రమం

ఘనంగా నిర్వహించారు. సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో జరిగిన ఈ వేడుకకు సినీ, రాజకీయ రంగాలకు చెందిన ప్రముఖులు హాజరై ప్రత్యేక శోభను తెచ్చారు. ఈ కార్యక్రమానికి మెగాస్టార్ చిరంజీవి తన అర్ధాంగి సురేఖతో కలిసి హాజరుకాగా, కింగ్ నాగార్జున అమలతో విచ్చేశారు. యూనివర్సల్ స్టార్ కమల్ హాసన్, నూతన దంపతులు నాగచైతన్య–శోభిత ధూళిపాళ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్రెడ్డి, జూపల్లి కృష్ణారావు ముఖ్య అతిథులుగా పాల్గొని, చిరంజీవితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. 2025లో విడుదలైన చిత్రాలకు గాను పలు విభాగాల్లో అవార్డులు అందించారు. “తండేల్“ చిత్రానికి గాను నాగచైతన్య ఉత్తమ నటుడిగా, “ది గర్ల్ ఫ్రెండ్“ చిత్రానికి రష్మిక మందన్న ఉత్తమ నటిగా అవార్డులు అందుకున్నారు. “రాజు వెడ్స్ రాంబాయి“ ఉత్తమ చిత్రంగా నిలవగా, అదే చిత్రానికి సాయిలు ఉత్తమ దర్శకుడిగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా మెగాస్టార్ చిరంజీవికి ఎన్టీఆర్ జాతీయ పురస్కారం, కమల్ హాసన్కు పైడి జైరాజ్ ఫిల్మ్ అవార్డు, అలనాటి నటి జయసుధకు ఏఎన్నార్ ఫిల్మ్ అవార్డు అందజేశారు. సుమ కనకాల, ప్రదీప్ మాచిరాజు వ్యాఖ్యానంతో సాగిన ఈ వేడుకలో నటి నిధి అగర్వాల్ డ్యాన్స్ ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తెలంగాణ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (టీఎఫ్ డీసీ) ఆధ్వర్యంలో జరిగిన ఈ అవార్డుల కార్యక్రమం సినీ పరిశ్రమలో నూతనోత్సాహాన్ని నింపింది.

# ఆ వార్నింగ్.... కాంగ్రెస్ సీనియర్లకే

- బీజేపీ అధికారంలోకి వస్తే... నిద్రలో కూడా వందేమాతరం గుర్తుండేలా ఎంఐఎం మెడలు వంచుతాం
- రైతు భరోసా పేరుతో రైతులకు రూ.41వేల కోట్లు రేవంత్ సర్కార్ బాకీ పడింది
- వ్యవసాయ కూలీలకు రూ.36 వేలు, రైతులకు రూ.30 వేల బాకీ
- మూడు విడతల రైతు భరోసా సొమ్మును ఎగ్గొట్టారు
- తక్షణమే ఆ బకాయిలన్నీ రైతుల ఖాతాల్లో జమ చేయాలి
- రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కూలీలారా.... సీఎం, మంత్రులను నిలదీయండి
- మూసీ ప్రక్షాళనకు బీజేపీ అనుకూలమే
- బాధితులకు ఇండ్ల నిర్మాణంసహా సర్కార్ ఇచ్చిన హామీలన్నీ అమలు చేశాకే “మూసీ” ప్రక్షాళన ప్రారంభించాలి
- గుజరాత్ సబర్మతి తరహాలో మూసీని ప్రక్షాళన చేయాలి
- కాంగ్రెస్ సర్కార్, స్పీకర్ పై నిప్పులు చెరిగిన కేంద్ర మంత్రి బండి సంజయ్
- కరీంనగర్ లో మీడియా, కార్యకర్తలతో కలిసి ఉగాది వేడుకలు జరుపుకున్న బండి సంజయ్



విజయవంతమైన సంవత్సరంగా మిగిలిపోవాలని మనస్ఫూర్తిగా నేను నిత్యం కొలిచే అమ్మవారిని వేడుకుంటున్నా.

వందేమాతరం గేయ ఆలాపన సందర్భంగా అసెంబ్లీలో గవర్నర్, మండలి చైర్మన్, స్పీకర్, సిఎం, మంత్రుల సమక్షంలోనే మజ్లిస్ ఎమ్మెల్యేల బహిష్కరించడం దుర్మార్గం. భారత జాతీయ గేయాన్ని, భారతమాతను అవమానించారు. రాష్ట్రపతి, గవర్నర్ అధికారిక కార్యక్రమాల్లో వందేమాతరం తప్పనిసరి చేస్తూ కేంద్రం ఉత్తర్వులు జారీ చేసింది. ఆ ఉత్తర్వులను మజ్లిస్ ధిక్కరించడం ఎంత వరకు కరెక్ట్? సభలో గవర్నర్, సీఎం, స్పీకర్, మండలి చైర్మన్ సహా సభ్యులంతా ఉన్నారు. శాసనసభలో సభ్యులు తప్పు చేస్తే శిక్షించే అధికారం ఒక్క స్పీకర్ కు మాత్రమే ఉంది. ఎందుకంటే స్పీకర్ శాసనసభ కస్టోడియన్. అయినా ఇంతవరకు నోటీసులు ఎందుకు ఇవ్వలేదు? ఇప్పటికే ఎమ్మెల్యేల ఫిరాయింపుల కేసులో స్పీకర్ ఇచ్చిన తీర్పుపట్ల ప్రజల్లో చులకన భావన ఏర్పడింది. ఈ తరుణంలో వందేమాతరం ఆలాపనను మజ్లిస్ బహిష్కరిస్తే ఎందుకు చర్యలు తీసుకోలేదు. దీనివల్ల శాసన వ్యవస్థపట్ల, స్పీకర్ పట్ల ప్రజల్లో మరింత చులకన భావం ఏర్పడుతుంది. ప్రజాస్వామ్యానికి ఏమాత్రం మంచిది కాదు. స్పీకర్ కు కేంద్రం ఇచ్చిన ఉత్తర్వుల సంగతి తెలుసా? అధికారులైనా ఆయన దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లారా?

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు ఎందుకు స్పందించలేదు? బీజేపీ అధికారంలో ఉండి ఉంటే ఎంఐఎం మెడలు పట్టి తప్పనిసరిగా వందేమాతరం ఆలపించేలా చర్యలు తీసుకునేవాళ్లం. భారతీయ పౌరులంతా వందేమాతరం ఆలపించాల్సిందే. ఎవరైతే వ్యతిరేకిస్తే వాళ్లను కటకటాల్లోకి నెట్టి భారతీయత అంటే ఏమిటి? భారతీయత గొప్పదనం ఏమిటో చూపించేవాళ్లం. దమ్మున్న పార్టీ, దమ్మున్న ప్రభుత్వాలు మాత్రమే ఇలాంటివి చేయగలం. మజ్లిస్ మోచేతి నీళ్లు తాగే పార్టీలు అధికారంలో ఉన్నవి కాబట్టే స్పందించడం లేదు. కాంగ్రెస్ పార్టీకి అనుగుణంగా స్పీకర్ వ్యవహరిస్తే ఎలా? శాసనసభ గౌరవాన్ని ఇనుమడింపజేయాల్సిన బాధ్యత మీపై ఉంది. మీరే చూసీచూడనట్లు ఉంటే సభ హుందాతనాన్ని కాపాడేదెవరు? ప్రజాస్వామ్యవాదులంతా మజ్లిస్ తీరును ఖండించాలి. రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో మజ్లిస్ పార్టీకి గుణం పాఠం చెప్పాలి. అంతేగాదు, బీజేపీ అధికారంలోకి వస్తే ఎంఐఎం నేతలు పడుకున్నా వందేమాతరం గుర్తుకొచ్చేలా చర్యలు తీసుకుంటాం.

ఒవైసీ అప్పడప్పుడు వచ్చి దేశభక్తుడిని అని చెప్పుకోవడం కాదు. ఆచరణలో చూపాలి. అయినా ఉగ్రవాదులను తన కాలేజీలో పెట్టుకుని దేశభక్తి మాట్లాడే ఒవైసీ మాటలను నమ్మేదెవరు?

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఎన్ని ఇబ్బందులు వచ్చినా అధిగమిస్తూ 2019 నుండి ‘కిసాన్ సమ్మాన్ నిధి’ పేరుతో ఏటా మూడు సార్లు రైతుల అకౌంట్లో నేరుగా డబ్బులు జమ చేస్తోంది. మొన్న 22వ విడతగా మొత్తం 9 కోట్ల 32 లక్షల మంది రైతుల ఖాతాల్లో 18వేల 640 కోట్లు జమ చేశారు. గత 7 ఏళ్లలో మొత్తం 4 కోట్ల 9 లక్షల కోట్ల రూపాయలను రైతుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ చేశారు.

కానీ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో ఏం చేస్తోంది? రైతు భరోసా పథకాన్ని ఎందుకు సంపూర్ణంగా అమలు చేయడం లేదు? రైతులు, కౌలు రైతులకు ఎకరాకు 15 వేల రూపాయలు ఇస్తానన్నారు ఏమైంది? వ్యవసాయ కూలీలకు రూ.12 వేలు ఇస్తానని ఎందుకు మోసం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుండి రేపు జూన్ నాటికి మొత్తం 6 వాయిదాలు వేయాల్సి ఉంది. కానీ ఇప్పటి వరకు 3 వాయిదాలు మాత్రమే చెల్లించారు. మొదటి ఏడాది 10 వేల చొప్పున మాత్రమే రైతులకు చెల్లించారు. రెండో ఏడాది ఒకే ఒక్కసారి 12 వేల చొప్పున రైతుల ఖాతాల్లో జమ చేశారు. ఇవి కూడా సగం మందికి బ్యాకు ఖాతాల్లో జమ కాలేదు. రాష్ట్రంలో 70 లక్షల మంది రైతులు, 20 లక్షల మంది కౌలు రైతులు, దాదాపు 50 లక్షల మంది వ్యవసాయ కూలీలు ఉన్నారు. రైతులు, కౌలు రైతులకు కలిపి ఏటా 13 వేల 500 కోట్లు జమ చేయాలి. అట్లాగే వ్యవసాయ కూలీలకు 6 వేల కోట్లు జమ చేయాలి. ఈ రెండు కలిపి 19,500 కోట్లు జమ చేయాలి. జూన్ తో కలిపితే 6 వాయిదాలు(3 ఏళ్లు) కలిపి 58 వేల 500 కోట్ల సొమ్మను రైతుల ఖాతాల్లో జమ చేయాలి. కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం 17 వేల కోట్లు మాత్రమే జమ చేసింది. అంటే ఇంకా 41 వేల కోట్లు రైతులకు బాకీ ఉంది. ఈ లెక్కన ఒక్కో రైతు, కౌలు రైతుకు ఎకరాకు దాదాపు రూ.30 వేలు, , వ్యవసాయ కూలీలకు 36 వేల చొప్పున రేవంత్ రెడ్డి బాకీ ఉన్నడు. అయినా ఇన్ని రోజులు రైతులకు ఎందుకు పూర్తిగా రైతు భరోసా చెల్లించలేదు? ఈనెల 22న సిద్దిపేట జిల్లా నర్మెట్టలో రైతు భరోసా సొమ్మును రైతుల ఖాతాల్లో వేయాలని ముఖ్యమంత్రిని డిమాండ్ చేస్తున్నా.

రాష్ట్రంలోని రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కూలీలందరినీ కోరుతున్నా... కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు మీకు రావాల్సిన రైతు భరోసా సొమ్మును ఇవ్వాలని మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలను గల్లాపట్టి నిలదీయండి.

నేను వాస్తవాలు మాట్లాడుతుంటే... కేంద్రం తెలంగాణకు ఏమిచ్చిందని మాట్లాడుతున్నరు. తెలంగాణ ప్రజలు కేంద్రానికి పంపిన పైసల్లో ఎంత ఇస్తున్నారని అడ్డగోలుగా మాట్లాడుతున్నారు. అదే నిజమైతే... తెలంగాణ ప్రజలు కట్టిన పన్నుల పైసలన్నీ ఎటు పోతున్నయ్. ఇచ్చిన హామీల అమలుకు ఆ పైసలన్నీ ఎందుకు ఖర్చు చేయడం లేదు? రైతు భరోసా బకాయిలన్నీ ఎందుకు చెల్లించడం లేదు? రైతులంతా కాంగ్రెస్ ప్రభుత్వంపట్ల తీవ్ర ఆగ్రహంతో ఉంది. కాబట్టి 3 వాయిదాలతోపాటు రైతు భరోసా బకాయిలన్నీ చెల్లించాలి. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాయబోతున్నా..

మూసీ పునరుజ్జీవంపై...

ఏపీలో లడ్డూ గురించి, తెలంగాణలో మూసీ గురించే చర్చ జరుగుతోంది. నేను మళ్లీ చెబుతున్నా. భారతీయ జనతా పార్టీ మూసీ ప్రక్షాళనకు వ్యతిరేకం కాదు. పేదల ఇళ్ల కూల్చివేతకు మాత్రమే బీజేపీ వ్యతిరేకం.... నిన్న సీఎం, డిప్యూటీ సీఎం మాట్లాడుతూ మూసి నిర్వాసితులందరికీ ఆ ప్రాంతంలోనే ఇళ్ల కట్టించి, పునరావాస సాయం అందించి మెరుగైన ఆసుపత్రులు అక్కడే నిర్మించి, ప్రతి చోట మురుగు నీటి శుద్ధి కేంద్రాలు (ఎస్టీపీలు)ను ఏర్పాటు చేసి, యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్ లో వాళ్ళ పిల్లలను చేర్పిస్తామని చెప్పారు. నేను డిమాండ్ చేస్తెన్నా. అవన్నీ కట్టిన తరువాతే మూసీ ప్రక్షాళన పూర్తి చేయాలి. ఈ విషయంలో గుజరాత్ సబర్మతి నది తరహాలో ప్రక్షాళన చేయండి. ఒక్కసారి సబర్మతికి వెళ్లి స్టడీ చేయండి. అట్ల కాకుండా పేదల ఇండ్లు కూల్చి రోడ్డు పాల్జేస్తామంటే బుల్డోజర్లకు అడ్డంగా నిలుస్తాం.. అంతెందుకు పేదల ఇండ్లను కూల్చి గాంధీ విగ్రహం కడతామంటే ఆ మహాత్ముడి ఆత్మ క్షోభిస్తోంది. ఎక్కడైనా ఫలానా ప్రభుత్వం పేదలకు ఇండ్లను నిర్మించిందని చర్చ జరుగుతుంది. కానీ ఇక్కడ మాత్రం పేదల ఇండ్లను కూలుస్తోందనే చర్చే జరుగుతోంది.

సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో చేసిన వ్యాఖ్యలపై కౌంటర్...

నిన్న అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ తొక్కుకుంటూ సీఎం అయ్యానని చెప్పడం సిగ్గు చేటు. ఆయన మాటలు బీఆర్ఎస్ నేతలకు ఇచ్చినట్లుగా లేవు. అసమ్మతి మీటింగ్ లు పెడుతున్న కాంగ్రెస్ సీనియర్ నేతలను ఉద్దేశించి వార్నింగ్ ఇచ్చినట్లుగా ఉంది. కాంగ్రెస్ సీనియర్లందరి నెత్తిమీద కాలు పెట్టి తొక్కుకుంట, అసమ్మతి మీటింగ్ లు పెట్టి దించాలనుకుంటే తొక్కుకుంటా పోతానని అన్నట్లుగా ఉంది. కాంగ్రెస్ పార్టీ, రాహుల్ గాంధీ కూడా తొక్కుకుంటూ వెళ్లే రేవంత్ రెడ్డిపైనే ఆధారపడి ఐదు రాష్ట్రాల ఎన్నికల బాధ్యతలు అప్పగించినట్లుంది. సర్వేలు చేయించడం మొదలు పైసలియ్యడం వరకు అన్ని బాధ్యతలు రేవంత్ రెడ్డిపైకే అప్పగించినట్లుంది. మొన్న ఢిల్లీపోయిన రేవంత్ రెడ్డి ఆ ఎన్నికలు, పైసల వ్యవహారంపైనే మాట్లాడుకుని వచ్చారు. అయినా నేనడుగుతున్నా... ప్రజలు ఆశీర్వదించి ఓట్లే పదవులొస్తయ్. ప్రజాస్వామ్యబద్దంగా గెలిచి సీఎం పదవి చేపట్టానంటే ప్రజలు హర్షిస్తారే కానీ ఈ తొక్కుకుంటూ వెళ్లి పదవి తెచ్చుకోవడమేంది? ఆ భాష ఏంది? ప్రజలు ఏమనుకుంటున్నరో ఆలోచించకపోతే ఎలా? అయినా బీఆర్ఎస్ నాయకుల తీరు, భాష కూడా అట్లనే ఉంది. వాళు 6 గ్యారంటీలపై కాంగ్రెస్ ను నిలదీయరు. అదే విధంగా బీఆర్ఎస్ అవినీతిపై రేవంత్ రెడ్డి చర్యలు తీసుకోరు. వాళ్లిద్దరి మధ్య అవగాహన ఉంది. ఎవరి నెత్తిమీద కాలుపెట్టి తొక్కుకుంటు వచ్చారు? ఇదేం పద్దతి?....మీరిట్లనే మాట్లాడితే 2029 మీకు అధికారం రావడం కల్ల. తెలంగాణ ప్రజలు మీ కాంగ్రెస్ పార్టీని పాతాళంలోకి తొక్కుతరు. ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో ఎన్డీఏకు అనుకూల ఫలితాలు వస్తాయనే నమ్మకం ఉంది. తమిళనాడులో ఎన్డీఏ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం. కేరళలో శక్తివంతమైన పార్టీగా ఆవిర్భవించబోతున్నాం.

కరీంనగర్ ఎంపీకి ప్రాధాన్యతలేని శాఖను మోదీ కట్టబెట్టారంటూ శ్రీధర్ బాబు చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ హోంశాఖ చాలా కీలకమైనది. అంత ప్రాధాన్యత ఉంది కాబట్టే రాష్ట్రంలో ముఖ్యమంత్రి దగ్గర పెట్టుకున్నారు. కేంద్రంలో అంతటి ముఖ్యమైన శాఖను మోదీ నాకు అప్పగించారు. కేంద్ర హోంశాఖ మంత్రిగా ఉన్న అమిత్ షాకు ముఖ్యమైన విభాగాలను నాకు అప్పగించారు. బీసీని ప్రధాని చేయడంతోపాటు 27 మంది ఓబీసీలకు మంత్రి పదవులిచ్చిన ఘనత బీజేపీదే. అట్లాగే 12 మంది ఎస్సీలను, 7గురు ఎస్టీలను కేంద్ర మంత్రులుగా నియమించిన ఘనత బీజేపీదే. అంతేకాదు ఎస్టీ ఆదివాసీ మహిళకు, మైనారిటీ రాష్ట్రపతిగా అవకాశమిచ్చిన పార్టీ బీజేపీ.

# ప్రజా పాలన రైతు సంక్షేమం

పథకాలను అమలు చేస్తున్నామని మంత్రి తుమ్మల చెప్పారు. రైతు ఉత్సవాల ద్వారా రైతులతో ప్రత్యక్షంగా మమేకమై వారి సమస్యలు తెలుసుకుని, పరిష్కారాలపై చర్యలు తీసుకునేలా ప్రత్యేక సమావేశాలు, చర్చలు నిర్వహించనున్నట్లు వివరించారు.

**నాలుగు రోజులపాటు విస్తృత కార్యక్రమాలు....**

రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో వ్యవసాయ అధికారుల ఆధ్వర్యంలో ప్రదర్శనలు, శిక్షణా శిబిరాలు, సాంకేతిక పరిజ్ఞానం ప్రదర్శనలు, విజయవంతమైన రైతుల అనుభవాలు పంచుకునే కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వ్యవసాయ శాఖ వర్గాలు తెలిపాయి. ఆధునిక వ్యవసాయం, మైక్రో ఇరిగేషన్, పంటల వైవిధ్యీకరణ, మార్కెట్ అవకాశాలపై ప్రత్యేక సెషన్లు ఏర్పాటు చేయనున్నారు.

**రైతుల ఆదాయం పెంపుపై దృష్టి....**

రైతుల ఆదాయం పెంపు, సాగు వ్యయాల తగ్గింపు, పంటలకు గిట్టుబాటు ధర కల్పన వంటి అంశాలపై ప్రభుత్వం ఇప్పటికే అనేక నిర్ణయాలు తీసుకుందని మంత్రి తుమ్మల తెలిపారు. రైతు ఉత్సవాలు వాటిని రైతులకు చేరువ చేసే వేదికగా నిలుస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు.

**వ్యవసాయానికి ప్రత్యేక ప్రాధాన్యం....**

రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయం కీలక పాత్ర పోషిస్తోందని, రైతుల సంక్షేమం లేకుండా రాష్ట్ర అభివృద్ధి సాధ్యం కాదని ప్రభుత్వం భావిస్తోందని మంత్రి పేర్కొన్నారు. అందుకే రైతు



భరోసా, సాగునీటి ప్రాజెక్టులు, పంటల బీమా వంటి పథకాల ద్వారా రైతులకు భరోసా కల్పిస్తున్నామని చెప్పారు. రైతు ఉత్సవాల ద్వారా ప్రభుత్వం రైతులతో మరింత దగ్గరగా మమేకమై, వారి అభిప్రాయాలను పాలనలో ప్రతిబింబింపజేసే దిశగా అడుగులు వేస్తోందని మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తెలిపారు.

# కన్నుల పండువగా గుడి పడ్వ ఉగాది వేడుకలు..!

**- బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి అశోక్ ముస్తాపూరే**






**ఆదిలాబాద్ వెలుతురు మార్చి 19:**
తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదిన వేడుకలతో పాటు మహారాష్ట్ర సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే గుడిపాడ్వ పర్వదిన వేడుకలను గురువారం ఇచ్చోడలో ఘనంగా నిర్వహించారు. బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి అశోక్ ముస్తాపూరే వ్యవసాయ క్షేత్రంలో ఆనవాయితీగా ఉగాది పండగ జరుపుకున్నారు. ఈ సందర్భంగా వెదురు కర్రకు , పట్టుచీర, కలశ గోపురానికి పూజలు నిర్వహించి సాంప్రదాయ బద్దంగా వ్యవసాయ పనులకు శ్రీకారం చుట్టారు. పంట చేనులో వ్యవసాయ ఎడ్లకు, పనిముట్లకు పూజలు నిర్వహించి ఆనవాయితీ ప్రకారం ఆరుకోవడం జరిగింది. బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి ముస్తాపూరే అశోక్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత రైతులు అతి పవిత్రంగా భావించే ఉగాది పండగ ప్రాశస్త్యాన్ని వివరించారు. శ్రీరామచంద్రుడు ఇది రోజు అయోధ్యలో ప్రవేశించడం, మరోవైపు కాలగమనంలో వసంత రుతువును స్వాగతించి ప్రకృతితో మమేకమయ్యే ఈ పండగ అన్ని శుభాలకు సంకేతం గా నిలుస్తుంది అన్నారు. ఈ సందర్భంగా ఉగాది వేడుకల్లో షడ్రుచుల పచ్చడిని సేవించి, స్వీట్లు పంచి విందు భోజనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలతో పాటు మండలానికి చెందిన ప్రముఖులు రైతులు పాల్గొన్నారు.

# బీసీలకు స్వయం ఉపాధి పథకం కింద సబ్సిడీ రుణాలు అందించండి

**- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి విజ్ఞప్తి చేసిన బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగం గౌడ్**



**హైదరాబాద్ వెలుతురు మార్చి 19:**
రాష్ట్ర బడ్జెట్లో బీసీలకు అధిక నిధులు కేటాయించి స్వయం ఉపాధి కింద సబ్సిడీ రుణాలు అందించాలని కోరుతూ ఈరోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి లేఖ రాసినట్లు బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ పేర్కొన్నారు ఈ సందర్భంగా లింగం గౌడ్ మాట్లాడుతూ 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ద్వారా ప్రతి సంవత్సరం బీసీలకు 20వేల కోట్లు కేటాయిస్తామని బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని కానీ నేటి వరకు ఇవి ఆచరణలో మాత్రం చూపడం లేదన్నారు. బడ్జెట్ కేటాయింపులు నిధుల విడుదలలో బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని అన్నారు. 2026-2027 బడ్జెట్లో అయినా బీసీలకు న్యాయం చేయాలని బీసీ కార్పొరేషన్కు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి దాని ద్వారా నిరుద్యోగ యువతకు సబ్సిడీ రుణాలు అందించాలన్నారు. బీసీ ఎమ్మెల్యేలు మంత్రులు, బీసీ సబ్ ప్లాన్ విషయంలో ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఆయన కోరారు

## ఉగాది పర్వదినం సందర్భంగా పంచాంగ శ్రవణం నిర్వహణ

**- పాల్గొన్న బొక్కా బాల్‌రెడ్డి బీజేపీ నారాయణపేట జిల్లా ఇన్‌చార్జ్**





**రాజేంద్రనగర్ వెలుతురు మార్చి 19:**
ఉగాది నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని గురువారం రోజున రాజేంద్రనగర్ ఉప్పర్‌పల్లి డివిజన్‌లోని శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయంలో ఆనవాయితీగా పంచాంగ శ్రవణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో బొక్కా బాల్‌రెడ్డి (బీజేపీ నారాయణపేట జిల్లా ఇన్‌చార్జ్)తో పాటు వివిధ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. ప్రతీ సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరమూ గ్రామస్తులు కలిసి పంచాంగ శ్రవణాన్ని శ్రద్ధగా వినడం జరిగింది. ఈ సందర్భంగా పండితులు శ్రీ కృష్ణ ప్రసాద్ శర్మ గారు పంచాంగాన్ని వివరంగా వినిపిస్తూ రాబోయే సంవత్సరంలో ప్రజలు సుఖశాంతులతో జీవించాలని, దేశం అభివృద్ధి చెందాలని, సమృద్ధిగా వర్షాలు కురవాలని ఆకాంక్షలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సామా భూపాల్ రెడ్డి గారు, ధర్మా రెడ్డి గారు, ఇంద్రపాల్ రెడ్డి గారు, పుస్తకాల నరసింహారావు గారు, నరసింహ రెడ్డి గారు, మోహన్ రెడ్డి గారు, కిట్టు కిషన్ గారు, మల్లా రెడ్డి గారు, జెపాల్ రెడ్డి గారు, ప్రభాకర్ రెడ్డి గారు తదితరులు మరియు అనేక మంది గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



గురువారం రోజున హిందూ నూతన సంవత్సర ఉగాది సందర్భంగా హిమాయత్ నగర్ డివిజన్లోని మెల్కోటి పార్క్ వర్కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అందరికీ ఉగాది పచ్చడి అందించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హిమాయత్ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ విచ్చేసి అందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలపడం జరిగింది.

**హైదరాబాద్ వెలుతురు మార్చి 19:**

## ప్రైవేట్ ఫైనాన్స్ యజమానుల వేధింపులకు అడ్డుకట్ట వేయాలి.

**- బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగం గౌడ్**




**హైదరాబాద్ వెలుతురు మార్చి 19:**
ప్రైవేట్ ఫైనాన్స్ యజమానుల వేధింపులు అధికమయ్యాయని వీటిని రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకట్ట వేయాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ పేర్కొన్నారు ఈ సందర్భంగా లింగం గౌడ్ మాట్లాడుతూ 10 శాతం వడ్డీ తీసుకుంటూనే రెండు రోజులు ఆలస్యం అయితే ఫైనాన్స్ తీసుకున్న వ్యక్తి దగ్గరకు వెళ్లి అతనిపై భౌతిక దాడి చేయడమే కాకుండా అతని దగ్గర ఉన్నటువంటి వెహికల్ ని బలవంతంగా తీసుకొచ్చి వీరి ఆధీనంలో ఉంచుకుంటున్నారని ఇష్టం వచ్చిన బూతులు తిడుతూ మానసికంగా వేధింపులకు గురి చేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ యంత్రాంగం వీటిపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని లింగం గౌడ్ అన్నారు

# ఆపద్బాంధవుడు సమ్మి గౌడ్

**- డా. కుమార్ డుంగ్రోతు (చీఎవీ జేఏసీ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు)**
**- మాట నిలబెట్టుకున్న జన నాయకుడు...**
**- సమ్మన్న మీ సేవలకు సలాం అన్న...**








**కేసముద్రం వెలుతురు మార్చి 19:**
జాతీయ ఆరోగ్య మిషన్ (చీఎవీ) ద్వారా ప్రభుత్వ జనరల్ హాస్పిటల్, మహబూబాబాద్ జిల్లాలో పనిచేస్తున్న ఎస్ఎన్‌సీయూ (ాచీజఖ) కాంటిజెంట్ వర్కర్లకు సుమారు ఆరు నెలలుగా జీతాలు రాక తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్న విషయం తెలిసిందే. ఓ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వెళ్లిన చిలువేరు సమ్మయ్య గౌడ్ విషయం తెలుసుకున్నారు. ఈ సమస్యను చీఎవీ జేఏసీ మహబూబాబాద్ ఉద్యోగులు సమ్మీ గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు శ్రీ చిలువేరు సమ్మీ గౌడ్ (కేసముద్రం) ఓ కార్యక్రమానికి ముఖ్య అథితిగా అక్క డికి వెల్లా?రు. దీంతో సమ్మిగౌడ్ గారి దృష్టికి తీసుకెళ్లారు. సమ్మీ గౌడ్ గారు వెంటనే స్పందించి, ఉగాది, రంజాన్ పండుగల సందర్భంగా ఎస్ఎన్‌సీయూ కాంటిజెంట్ వర్కర్లకు ఒక నెలకు సరిపడా నిత్యావసర సరుకులను నేరుగా వారి ఇళ్లకు (బెథోలు గ్రామం) చీఎవీ జేఏసీ ద్వారా కాంటిజెంట్ వర్కర్లు సలేహా, మౌలబీ, రెహానా, వెంకటమ్మ, శివ మొత్తం 5 మందికి సమ్మీ గౌడ్ ఫౌండేషన్ ద్వారా పంపిణీ చేయించారు. ఈ సందర్భంగా చీఎవీ జేఏసీ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు డా. కుమార్ డుంగ్రోతు మాట్లాడుతూ, “ఆపదలో ఆదుకున్న ఏకైక వ్యక్తి సమ్మీ గౌడ్ అని స్పందించి మాట నిలబెట్టుకున్న జన నాయకుడని కొనియాడారు. ఆయన అందించిన సహాయం, ప్రోత్సాహం ఎప్పటికీ మరువలేనిదని సరిలేరు నికేవ్వరు అని జేజేలు పలికారు. మా ఉద్యోగులకు ‘నేను ఉన్నాను’ అని ముందుకు వచ్చిన నాయకుడు ఆయనే” అని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సహాయ సహకారాలు కొనసాగించాలని కోరారు. ఈ సందర్భంగా ఎస్ఎన్‌సీయూ ఆయా సలేహా మాట్లాడుతూ, రోజువారి కూలికి వెళ్లిన వారు నెలకు పదివేల రూపాయలు సంపాదిస్తున్నప్పటికీ, ఆరు నెలలుగా పనిచేస్తున్న తమకు ఒక్క రూపాయి కూడా అందని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. సరైన సమయంలో జీతాలు రాక ఇంట్లో కనీస నిత్యావసర సరుకులు కూడా లేని క్లిష్ట పరిస్థితిలో తమకు అండగా నిలిచిన సమ్మీ గౌడ్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చీఎవీ జేఏసీ కార్యనిర్వహణ అధ్యక్షుడు డా. కందుల నాగరాజు, ప్రధాన కార్యదర్శి పొన్నం కవిత, ఉపాధ్యక్షురాలు దార్ల జ్యోతి, సభ్యులు నీల, సరిత, యజ్ఞేశ్వర్, ఖాజా పాషా, సత్తార్, యాకుబ్ పాషా, కిరణ్ మరియు బెథోలు గ్రామానికి చెందిన సుమారు 50 మంది పాల్గొన్నారు..

# ఉద్యోగుల నగదు రహిత వైద్యానికి మోక్షం ఎప్పుడు

**- సమావేశాల ఆర్భాటమే కానీ ఆచరణ ఏది!**
**- ఎంప్లాయ్ హెల్త్ స్కీమ్‌ను అమలుచేస్తూ వెంటనే జీఓ విడుదల చేయాలి**
**- పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు ఇంజమూరి రఘునందన్**



**హైదరాబాద్ వెలుతురు మార్చి 19:**
రూ. 1.2 కోట్ల బీమాతో పాటు క్యాష్ లెస్ ఎంప్లాయ్ హెల్త్ స్కీమ్‌ను ఫిబ్రవరి 23న జరిగిన మంత్రివర్గ సమావేశంలో కేబినెట్ ఆమోదముద్ర వేసింది. ఉద్యోగుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆ సందర్భంగా సీఎంవో నుంచి ప్రకటన విడుదలైంది. ఉద్యోగులు, పెన్షనర్స్ తమ మూల వేతనాల నుండి 1.5 శాతం వైద్య నిధికి చెల్లించాలని, అంతే మొత్తం రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తూ హెల్త్ కేర్ ట్రస్ట్ ఏర్పాటు చేసి నాణ్యమైన కార్పోరేట్ స్థాయి నగదు రహిత వైద్య సౌకర్యాలు కల్పిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రకటించి దాదాపు నెల రోజులు కావస్తుంది. అంతకు ముందు ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ సంఘాలతో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు గారి అధ్యక్షతన అనేక సార్లు ఉన్నత స్థాయి సమావేశాలు జరిగాయి. ఉద్యోగ ఉపాధ్యాయులు పెన్షనర్లకు నగదు రహిత వైద్యాన్ని అందిస్తామని, ప్రమాదంలో చనిపోతే కోటి రూపాయల భీమా చేస్తామని ప్రకటించి నెలలు గడుస్తున్నప్పటికీ ఇప్పటికీ ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయకపోవడం కడు విచారకరం. సమావేశాలు, ప్రకటనల వరకే పరిమితం అవుతున్న ప్రభుత్వ చర్యలపట్ల విశ్వాసం సన్నగిల్లుతుంది. ఉద్యోగ, ఉపాధ్యాయులు, రిటైర్ అయిన వారికి ఇవ్వాల్సిన ఉద్యోగ విరమణ బకాయిలు, ఇతర బిల్లులు సకాలంలో చెల్లించక పోవడం వల్ల వారు ఆర్థిక ఇబ్బందులతో, హోమ్ లోన్ బకాయిలు చెల్లించలేక, పిల్లల పెళ్లిళ్లు తదితర విషయాల్లో మానసిక ఆందోళనతో మంచాన పడడం, ఆసుపత్రుల పాలు కావడం జరుగుతుంది. అలాంటి పరిస్థితుల్లో సరైన సమయంలో వైద్యం చేయించుకోలేని పరిస్థితుల్లో శస్త్ర చికిత్సలు కూడా వాయిదా వేసుకొని రావలసిన పెన్షన్ బకాయల కోసం ఎదురుచూస్తూ ఇప్పటికే మనో వేదనతో 60 కి పైగా పెన్షనర్లు మరణించారు. ఇది అత్యంత బాధాకరం. రావలసిన పెన్షన్ బకాయిలు రావడం లేదు. అమలు చేస్తామన్న నగదు రహిత వైద్యము అమల్లోకి రావడం లేదు. దీంతో ఉద్యోగులు, పెన్షనర్లు వారి కుటుంబ సభ్యులు ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకోవడానికి నానా తంటాలు పడుతూ అప్పుల పాలవుతున్నారు. ప్రయివేట్ ఆసుపత్రులకు వెళ్లాలంటేనే వంద సార్లు ఆలోచించి అప్పులు చేసి వైద్య బిల్లులు చెల్లిస్తూ చితికి పోతున్నారు. ఈ అసెంబ్లీ సమావేశాల సందర్భంగానైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రకటించిన విధంగా ఉద్యోగుల నగదు రహిత వైద్య పథకానికి సంబంధించిన విధి విధానాల ఉత్తర్వులు వెంటనే జారీ చేయాలనీ రాష్ట్రంలోని ఉద్యోగులు ఉపాధ్యాయులు పెన్షనర్లు ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారు.

## కాప్రా ప్రెస్ క్లబ్‌లో ఘనంగా ఉగాది పంచాంగ శ్రవణం
## 23 మంది జర్నలిస్టులకు నగదు పురస్కారాలు ఐక్యతకు నిదర్శనం





**కాప్రా, మార్చి 19 వెలుతురు:**
కాప్రా ప్రెస్ క్లబ్‌లో గురువారం ఉగాది వేడుకలు అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో నిర్వహించారు. పండుగ శోభతో అలంకరించిన క్లబ్ ప్రాంగణం ఉత్సాహంతో కళకళలాడింది. ఉదయం నుంచే క్లబ్ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. సంప్రదాయ బద్ధంగా నిర్వహించిన ఈ పూజలు సభ్యుల్లో భక్తి, ఆనందాన్ని కలిగించాయి. ఈ సందర్భంగా పురోహితులు శ్రీధర్ పంతులు ఉగాది పంచాంగ శ్రవణం నిర్వహించి, నూతన సంవత్సర ఫలితాలను వివరించారు. రాబోయే సంవత్సరంలో గ్రహగతులు, వర్షపాతం, వ్యవసాయం, ఆర్థిక పరిస్థితులపై సమగ్రంగా వివరించడంతో సభ్యులు ఆసక్తిగా వినిపించారు. పంచాంగ శ్రవణం కార్యక్రమం సభకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని క్లబ్ సభ్యులకు నగదు పురస్కారాలను అందజేశారు. మొత్తం 23 మంది జర్నలిస్టులకు ఒక్కొక్కరికి రూ. 2016 చొప్పున, మొత్తం రూ. 46,368 నగదు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సభ్యులందరిలో ఆనందం వెల్లివిరిసింది. జర్నలిస్టుల కృషిని గౌరవిస్తూ ఈ పురస్కారాలను అందజేయడం అభినందనీయమని పలువురు అభిప్రాయపడ్డారు. అలాగే క్లబ్ సభ్యుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి నెల ఈఎస్ఐ ప్రీమియాన్ని క్లబ్ ఆధ్వర్యంలోనే చెల్లించాలని సమావేశంలో కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ నిర్ణయం సభ్యుల భద్రత, ఆరోగ్య పరిరక్షణకు దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాప్రా ప్రెస్ క్లబ్ సలహాదారులు బెలిదే అశోక్, అధ్యక్షులు మెరుగు చంద్రమోహన్, ప్రధాన కార్యదర్శి ముత్యం ముఖేష్ గౌడ్, కోశాధికారి రామచంద్రమూర్తి పాల్గొన్నారు. ఉపాధ్యక్షులు యావాపురం రవి, దొమ్మాటి కిరణ్ కుమార్ రావు, గార్లపాటి శ్రీనివాస్ రావు, గోవిందుకుంట్ల ఆంజనేయులు, సంయుక్త కార్యదర్శులు డి. శ్రీనివాస్, కె. వెంకట్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు ఓ. నరసింహ, కీర్తి శ్రీనివాస్ తదితరులు హాజరయ్యారు. కార్యవర్గ సభ్యులు గంగి కృష్ణ, బుడంపల్లి నిరంత్ గౌడ్, తొడుపునూరు బాలకృష్ణతో పాటు మాజీ అధ్యక్షుడు పటేల్ నరసింహ, మాజీ కోశాధికారి యాటరాజు కూడా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మొత్తానికి ఉగాది పండుగ సందర్భంగా నిర్వహించిన ఈ పంచాంగ శ్రవణం కార్యక్రమం కాప్రా ప్రెస్ క్లబ్‌లో ఐక్యత, సంప్రదాయం, సహకార భావనలను మరింత బలపరిచింది

## ఇటీవల మరణించిన ఆరుట్ల తెలంగాణమోడల్ స్కూల్ పిజిటి మ్యాస్ ఉపాధ్యాయుడు ఎస్ సతీష్

**- ఉపాధ్యాయుడు సతీష్ కుటుంబానికి పి ఆర్ టి యు టి ఎస్ సంఘంచేయూత**




**మంచాల వెలుతురు మార్చి 19:**
మంచాల మండలం ఆరుట్ల గ్రామంలోని తెలంగాణ మోడల్ స్కూల్లో విధులు నిర్వహిస్తున్న పిజిటి మ్యాస్ ఉపాధ్యాయుడు ఎస్ సతీష్ ఇటీవలకాలంలో మరణించిన విషయం తెలిసిందే నారాయణగూడ పి ఆర్ టి యు టి ఎస్ సంఘ భవనంలో జరిగిన కార్యక్రమంలో మరణించిన పిజిటి మ్యాస్ ఉపాధ్యాయుడు సతీష్ గారి కుటుంబానికి పి ఆర్ టి యు టి ఎస్ సంక్షేమ సంస్థ నిధి నుండి గౌరవనీయులు మన ఉపాధ్యాయ ఎమ్మెల్సీపింగిలి శ్రీపాల్ రెడ్డిగారి చేతుల మీదుగా ఒక లక్ష చెక్కును స్వర్గీయ సతీష్ గారి తండ్రి మరియు భార్యకు అందజేశారు ఈసందర్భంగా ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి గారు మాట్లాడుతూ పి ఆర్ టి యు ఎస్ సంఘం ప్రతి సభ్యునికి అండగా ఉంటుందని సభ్యుల సంక్షేమమే ప్రధానలక్ష్యమని ఇట్టి రూపాయలు సతీష్ గారి పాప పేరు మీ ద ఫిక్స్ డిపాజిట్ చేయవలసిందిగా వారి కుటుంబసభ్యులకు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పిఆర్ టి యు ఎస్ రాష్ట్ర పత్రిక ప్రధాన సంపాదకులు జగన్మోహన్ గుప్తాఆడిట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సామల మహేందర్ రెడ్డి ప్రధాన కార్యద ర్శి కొనగారి కృష్ణారెడ్డిగౌరవ అధ్యక్షులు పెద్దమారు రాఘవేందర్ మంచాల మండల అధ్యక్షులు వెంకటేష్ ప్రధాన కార్య దర్శి శ్రీకాంత్ గౌరవ అధ్యక్షులుజావిద్ మోడల్ స్కూల్ ఆరుట్ల ప్రిన్సిపల్ సుప్రియ ఉపాధ్యాయులు చందు రాజవర్ధన్ రెడ్డి మరియు మండల జిల్లా రాష్ట్ర బాధ్యులు హ నుమంత్ రెడ్డి చంద్రశేఖర్ కృష్ణ మల్లికార్జున్ మురారి తదితరులు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కి పరాభవ నామా సంవత్సర ఉగాది పండగ శుభాకాంక్షలు తెలిపిన బోయపల్లి నాగరాజు గౌడ్



**హైదరాబాద్ వెలుతురు మార్చి 19:**
శ్రీ పరాభవ నామా సంవత్సర ఉగాది పండగ పర్వదిన సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారిని బంజారా హిల్స్ తెలంగాణ భవన్ లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్వ్ బోయపల్లి నాగరాజు గౌడ్ ఈ సందర్భంగా తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన ఉగాది వేడుకల్లో పాల్గొనడం జరిగింది.

## ఉగాది పండగ సందర్భంగా ప్రసన్నాంజనేయ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన మంచాల గ్రామ సర్పంచ్

*ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలి మంచాల గ్రామసర్పంచ్ ఏర్పుల మానస వినయ్ దంపతులు*



**మంచాల వెలుతురు మార్చి 19:**
మంచాల మండలం ఉగాది పండుగ సందర్భంగా మంచాల గ్రామంలో ప్రసన్నాంజనేయ దేవాల యంలో ప్రత్యేకపూజలు చేసిన గ్రామసర్పంచ్ ఏర్పుల మానస వినయ్ దంపతులు సందర్భంగా గ్రామ సర్పంచ్ మానస వినయ్ మాట్లాడుతూ ఈ ఉగాదిపండుగ సందర్భంగా గ్రామ ప్రజలం దరికీ ఆరోగ్యాన్ని ఆనందాన్నిఐశ్వర్యాన్ని తీసుకురావాలని. కుటుంబంలో సంతోషం శాంతి ఉం డాలని ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని ఆప్రసన్న ఆంజనేయస్వామిని కోరుకున్నారు

## ఆదిభట్లలో ఉగాది పండుగ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకుడు ఈసీ శేఖర్ గౌడ్ మామ



**ఆదిభట్ల వెలుతురు మార్చి 19:**
ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఆదిభట్ల గ్రామంలో ఉగాది పండుగ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రా ష్ట్ర నాయకుడు ఈసీ శేఖర్ గౌడ్ మామ ఆదిభట్లగ్రామపెద్దలతో కలిసిప్రత్యేక పూజలు చేశారు తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూపాడి పంటలు బాగా పండి సుఖసంతోషాలతోఆయురారోగ్యాల తో జీవించాలని ఆదేవుని కోరుకున్నారు అనంతరం పంచాంగ శ్రవణం కార్యక్రమంలో పాల్గొని పురోహితులు వినిపించిన పంచాంగం విన్నారు ఈకార్యక్రమంలో గ్రామంలోని వివిధ కులసంఘా ల పెద్దలు ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు యువకులు తదితరులుపాల్గొన్నారు

## అపదలో ఉన్నవారిని ఆదుకునే నాయకులు, మన అందరి నాయకులు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్.




**కుత్బుల్లాపూర్ (వెలుతురు ప్రతినిధి) మార్చి 19:**
125 - గాజుల రామారం డివిజన్ ఆదర్శ్ నగర్ కు చెందిన మద్దు రాఘవేంద్ర రావు తండ్రి మద్దు వీర రాఘవులు అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని స్థానిక బిఆర్ఎస్ నాయకులు పరుష శ్రీనివాస్ యాదవ్ ద్వారా బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.2.00 (రెండు లక్షల రూపాయలు) లక్షల రూపాయలను మంజూరు చేయించగా గురువారం చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో డివిజన్ కు చెందిన నాయకులు లబ్ధిదారుడి కుటుంబసభ్యులకు ఎల్వోసీ మంజూరు పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఆపదలో ఉన్నామని మెరుగైన వైద్య సహాయం కోసం వచ్చిన ప్రతీ ఒక్కరిని ఆదుకునే నాయకులు మన నాయకులు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, నాయకులు సమ్మయ్య, శివా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## 49వ డివిజన్ కార్పొరేటర్ ఏన్నం లక్ష్మి ప్రకాష్ ఆధ్వర్యంలో ఘనంగా ఉగాది వేడుకలు.

**కరీంనగర్ వెలుతురు మార్చి 19:**
కరీంనగర్ నగరపాలక సంస్థ49 వ డివిజన్ కార్పొరేటర్ ఏన్నం లక్ష్మి ప్రకాష్ ఆధ్వర్యంలో ఉగాది పరాప నామ నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని కార్పొరేటర్ లక్ష్మి ప్రకాష్



మున్సిపల్ కార్మికులందరికీ నూతన సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలియజేసి , ఉగాది పచ్చడి, భక్షాలు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్మికులందరినీ శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు లంబు సుధాకర్ రెడ్డి, ముదుగంటి ప్రవీణ్, గాదగొని రమేష్ గౌడ్, జవాన్ లక్ష్మయ్య తో పాటు కార్మికులు పాల్గొన్నారు.

## చత్రపతి శివాజీ విగ్రహ నిర్మాణానికి నూతన కమిటీ ఎన్నిక





**గుండాల, మార్చి 19 (వెలుతురు):**
యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలో చత్రపతి శివాజీ విగ్రహ నిర్మాణానికి సంబంధించి ఏర్పాటు చేసిన సమావేశంలో నూతన నిర్మాణ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశం గ్రామ సర్పంచ్ దేవనబోయిన ఐలయ్య, ఉపసర్పంచ్ ఆవుల సాయిప్రసాద్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా చత్రపతి శివాజీ విగ్రహ నిర్మాణ కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని నిర్ణయించారు. కమిటీ పదవులను క్రింది విధంగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ వివరాలు: అధ్యక్షుడు: రొయ్యల ఉపేందర్ ప్రధాన కార్యదర్శి: ఆవుల సాయి తేజ ఉపాధ్యక్షులు: సూదగాని హరికృష్ణ, వల్లాల రామ్మూర్తి, అనపర్తి ప్రమోష్ కోశాధికారి: కొడపర్తి శేఖర్ సహాయ కార్యదర్శి: శివకుమార్ ప్రచార కార్యదర్శులు: పబ్బతి మధుసూదన్ రెడ్డి, శ్రీరాముల ఉదయ్ కార్యవర్గ సభ్యులు: దేవనబోయిన మల్లేష్, బంగా రోజు, సోమన్న, సూదగాని యాదగిరి, దేవనబోయిన కుమార్ సమావేశంలో పాల్గొన్న సభ్యులు విగ్రహ నిర్మాణానికి గ్రామస్థుల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. త్వరలోనే విగ్రహ నిర్మాణ పనులను ప్రారంభించాలని నిర్ణయించారు.

## సీతారామచంద్రస్వామి స్వామి దేవాలయంలో ఉగాది వేడుకలు



**గుండాల మార్చి 19.(వెలుతురు):**
యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలంలోని ఉగాది పర్వదిన సందర్భంగా ఆయా గ్రామాల దేవాలయాల్లో పంచాంగ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు వార్డు సభ్యులు గ్రామ అధికారులు నాయకులు పాల్గొన్నారు . సీతారాంపురం గ్రామంలో శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో పంచాంగం పంచాంగ కార్యక్రమం నిర్వహించారు. పురోహితులు వేణుగోపాలాచార్యులు పంచాంగ శ్రవణ కార్యక్రమంలో భాగంగా పరాభవ నామ సంవత్సరంలో ఏ పంటలు అధికంగా పండుతాయి, ఏ కార్తిలో వర్షాలు ఎక్కువగా ఉన్నాయని, వ్యక్తుల ఆదాయ వ్యయాలు చదివి వినిపించారు. దేవాలయ కార్యనిర్వహక అధ్యక్షులు జాలిగామ చలపతిరావు మాట్లాడుతూ సీతా రామచంద్ర స్వామి కళ్యాణ కార్యక్రమాలు ఉంటాయని 25-3-2026 బుధవారం నుండి27-3-2026 శుక్రవారం రోజున 12 గంటలకు సీతారామచంద్ర స్వామి కళ్యాణం ఉంటుందని 29- 3-2026 ఆదివారం వరకు కార్యక్రమాలు ఉంటాయని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## డిసిసి కార్యదర్శిగా అవిశెట్టి అవిలిమల్లు నియామకం



**మోత్కూరు, మార్చి 19 (వెలుతురు న్యూస్ ):**
కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శిగా మోత్కూరు పట్టణానికి చెందిన అవిశెట్టి అవిలిమల్లు ను నియమిస్తూ డిసిసి అధ్యక్షులు , ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా అవిలిమల్లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో గత 7 ఏళ్లుగా క్రమశిక్షణ గల కార్యకర్తగా పనిచేస్తున్న తనను గుర్తించి తనకు జిల్లా పార్టీ కార్యదర్శిగా నియమించారని అన్నారు. ఈ నియామకంతో కాంగ్రెస్ పార్టీని జిల్లాలో మరింత బలోపేతానికి కృషి చేస్తానన్నారు తన నియమాకానికి సహకరించిన డిసిసి అధ్యక్షులు బీర్ల అయిలయ్య, జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ,స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్, మాజీ డిసిసి అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి లకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మంచాల మండలం వివిధ గ్రామాల్లో ఉగాది పండుగ వేడుకలు దేవాలయాల్లో పంచాంగ శ్రవణం వినిపించిన పురోహితులు

**-ఆరుట్ల గ్రామంలో ఉగాది పండుగ పంచాంగ శ్రవణంలోపాల్గొన్న గ్రామ సర్పంచ్ మానిపాటి శోభా కుమార్, ఉపసర్పంచ్ నూకం రాజు ముదిరాజ్**



ఆరుట్ల గ్రామంలో ఉగాది పండగ పచ్చడి తయారు చేస్తున్న మహిళలు



**మంచాల వెలుతురు మార్చి 19:**
మంచాల మండలం ఉగాది పండుగ సందర్భంగా ఉదయాన్నే వివిధ గ్రామాల దేవాలయాల్లోప్ర త్యేకపూజలు చేసి ఉగాది పచ్చడి పంపిణీ చేశారు గ్రామాల్లోప్రతి ఇంటప్రత్యేక పూజలు చేసి ఉ గాది పచ్చడి సేవించి ఉగాది పండుగ ఘనంగా జరుపుకున్నారు సాయంత్రం అన్ని గ్రామాల దే వాలయాల్లో పురోహితులు పంచాంగ శ్రవణం చేసి ప్రజలకు పంచాంగం వినిపించారు ఆరుట్ల గ్రా మంలో శివాలయంలో జరిగిన పంచాంగ శ్రవణంకార్యక్రమంలో ముందుగా.ప్రత్యేక పూజలు చేసి న గ్రామసర్పంచ్ మానిపాటి శోభాకుమార్ ఉపసర్పంచ్ నుకంరాజు ముదిరాజ్ అనంతరం పురో హితులు వినిపించిన



పంచాంగాన్ని విన్నారు ఈకార్యక్రమంలో గ్రామపంచాయతీ వార్డుసభ్యులు పంది శేఖర్ కొండిగారి శ్రావణ్ ఆనంగల్ల జగన్నాథం మంకు మమత వినోద్ మంద మాధవి మో హన్ రెడ్డి పున్నంరాము రావులజంగయ్య మనిపాటి భానుప్రసాద్ మాడుగుల బాలమని కృష్ణ గౌడ్ మొర్రిపద్మ ఐలయ్య లాలగారి మణెమ్మ సాతిరిసత్యం మాజీ ప్రజాప్రతి నిధులు వివిధ కుల సంఘాలపెద్దలు గ్రామస్తులు యువజనసంఘాల యువకులు తదితరులుపాల్గొన్నారు

## శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా ఉగాది వేడుకలు

**కరీంనగర్ వెలుతురు మార్చి 19:**
కరీంనగర్ నగరపాలక సంస్థ ఎనిమిదో డివిజన్ అలుగునూరు పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో గల శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఉగాది పర్వదిన మహోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి . వేద పండితులు , ఆలయ అర్చకులు తిరునగిరి వెంకటాద్రి స్వామి, తిరునగిరి హర్షవర్ధన్ ల ఆధ్వర్యంలో దేవాలయంలో శ్రీ పట్టాభి రామచంద్రస్వామి, పంచముఖ ఆంజనేయస్వామి దేవతలకు ప్రత్యేక పూజలు చేపట్టి ,పంచాంగ శ్రవణం నిర్వహించారు. ఈ సందర్భంగా పండితులు తిరుమలగిరి వెంకటాద్రి స్వామి పంచాంగ శ్రవణం వినిపించి, ఉగాది, పరాభ నామ సంవత్సర విశిష్టత గురించి ఆధ్యాత్మిక సందేశాన్ని తెలియజేశారు. 'పరాభవ' నామ సంవత్సరం - వైఫల్యం నుంచి వైభవం వైపు ప్రయాణం చేసేలా కొనసాగుతుందన్నారు."తెలుగు వారి పండుగలలో ఉగాదికి ఒక ప్రత్యేక స్థానం ఉందనీ, ఇది కేవలం క్యాలెండర్ మారే రోజు మాత్రమే కాదు, మన ఆలోచనలను, ఆశయాలను కొత్తగా నిర్దేశించుకునే సమయం అన్నారు."అయితే, 2026 మార్చి 19న ప్రారంభం కాబోయే కొత్త ఏడాదికి 'పరాభవ' అనే పేరు ఉండటం చాలా మందిలో ఆసక్తిని, మరికొందరిలో ఆందోళనను కలిగిస్తోందన్నారు."సాధారణంగా 'పరాభవం' అంటే అవమానం లేదా ఓటమి అని మనం భావిస్తాం.."కానీ,



ఈ పేరు వెనుక ఉన్న లోతైన ఆధ్యాత్మిక అర్థం తెలిస్తే, మనం ఈ ఏడాదిని ఎంత ఉత్సాహంగా ఆహ్వానించాలో అర్థమవుతుందన్నారు.'పరాభవ' అనే పదాన్ని విడదీసి చూస్తే,పరా: అంటే అత్యున్నతమైన, గొప్పదైన లేదా అతీతమైన అని అర్థం అన్నారు.భవ: అంటే పుట్టుక, లేదా స్థితి అని అర్థం అన్నారు. "అంటే, మనలోని అజ్ఞానాన్ని, అహంకారాన్ని, బలహీనతలను ఓడించి ('పరాభవం') , ఒక ఉన్నతమైన స్థితిలో కొత్తగా జన్మించడమే ఈ ఏడాది యొక్క అసలు సందేశం.." అని తెలియజేశారు.'నేను' అనే అహంకారాన్ని తగ్గించుకుని, వినయంతో కూడిన జ్ఞానాన్ని సంపాదించాలన్నారు."మార్పు ఎప్పుడూ చేదుగానే ఉంటుందని, "ఉగాది పచ్చడిలో వేపపువ్వు చేదును కూడా మనం ఎందుకు ఇష్టంగా స్వీకరిస్తాం? ఎందుకంటే, ఆ చేదు మన శరీరానికి ఆరోగ్యాన్ని ఇస్తుంది.."అలాగే, జీవితంలో వచ్చే కొన్ని కఠినమైన మార్పులు ప్రారంభంలో ఇబ్బందిగా అనిపించినా, అవి మనల్ని మరింత దృఢంగా మారుస్తాయి. 'విశ్వావసు' సంవత్సరంలో మనం నేర్చుకున్న పాఠాలను పునాదిగా చేసుకుని, ఈ 'పరాభవ' సంవత్సరంలో మనల్ని మనం ఒక కొత్త వ్యక్తిగా మలుచుకోవాలన్నారు."2026 ఉగాది మనకు ఒక కొత్త ఆరంభం..""2026 ఉగాది మనకు ఇచ్చే గొప్ప అవకాశం ఏమిటంటే మనల్ని మనం పునర్ నిర్మించుకోవడం.. ఓటమిని చూసి కుంగిపోకుండా, దాన్ని గెలుపుకు మెట్టుగా మార్చుకోవడమే ఈ పరాభవ నామ సంవత్సర విశిష్టత.." అని పండితులు వెంకటాద్రి స్వామి ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచముఖ ఆంజనేయస్వామి ధర్మకర్తల సేవా సమితి అధ్యక్షులు చిందం నరసయ్య , కమిటీ బాధ్యులు గడప శేఖర్, సల్ల రాజయ్య, సిరిపురం శ్రీనివాస్, ఐతం వెంకన్న,బూట్ల కరుణాకర్, రాజేందర్ , సుధాకర్ రెడ్డి, రాజిరెడ్డి , బైరి లక్ష్మయ్య , యమా సాగర్, కొత్తూరి శ్రీనివాస్, చిందం అంజి , మృత్యుంజయం , రేవంత్ తదితరులు పాల్గొన్నారు.

## రామాలయంలో పరా భవ నామ సంవత్సర ఉగాది వేడుకలు

**- ఉగాది పచ్చడి పంపిణీ**



**మునుగోడు వెలుతురు మార్చి 19:**
మునుగోడు మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో శ్రీ పరా భవ నామ సంవత్సర ఉగాది వేడుకలు ఘనంగా జరుపుకున్నారు..ఆలయములో ప్రత్యేక పూజలు నిర్వహించారు..ఆలయంలో పంచాంగ శ్రవణం నిర్వహించారు..ఆలయ అర్చకులు బొల్లోజు శ్రీకాంత్



పంచాంగం చదివి వినిపించారు..భక్తులకు ఉగాది పచ్చడి అందజేశారు..గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు.గాదరి శరణార్థి,గోలి చెన్నకేశవులు,గోలి మారయ్య, పెరుమాళ్ళ ప్రమోద్ కుమార్,ముచ్చపోతుల వెంకటేశ్వర్లు, పెరుమాళ్ళ ప్రణయ్ కుమార్,ముచ్చపోతుల బాలరాజు,కట్ట నరసింహ,,దాసరి సాయి కుమార్,ముచ్చపోతుల భరత్,గాలి జీవన్,గంగుల కృష్ణయ్య,బొంత లింగస్వామి, శంకర్ , గ్రామస్థులు పాల్గొన్నారు.

## తిరుమలగిరి గ్రామంలో ఘనంగా ఉగాది పంచాంగ శ్రవణం, అర్చకులు మురళీధరచార్యులు



**తిరుమలగిరి (సాగర్) వెలుతురు న్యూస్ మార్చి 19:**
మండల కేంద్రంలోని శ్రీ సీతారామ చంద్రస్వామి ఆలయంలో ప్రధాన అర్చకులు చిలకమర్రి మురళీధర చార్యులు ఉగాది పంచాంగం వివరించారు ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ పగడాల పున్నమ్మ సైదులు ఆలయా కమిటి చైర్మన్ శాగం నాగిరెడ్డి నవ్య దంపతులు పాల్గొని పూజ కార్యక్రమం నిర్వహించి పంచాంగం కార్యక్రమం నిర్వహించరు వారు మాట్లాడుతూ మండల కేంద్ర పరిసర ప్రాంత ప్రజలకు పరభావ నామ సంవత్సరాల శుభాకాంక్షలు తెలిపి షడ్రుచుల సమ్మేళనమైన ఉగాది పచ్చడి లాగే, జీవితంలో ఎదురయ్యే కష్టసుఖాలను, జయాపజయాలను స్థితప్రజ్ఞతతో స్వీకరించి, నూతనోత్సాహంతో ముందడుగు వేయలని అన్నారు ఈ కార్యక్రమం లో శాగం పెద్దిరెడ్డి పిడిగం నాగయ్య దార కృష్ణయ్య పసుపులేటి కృష్ణ శాగం అంజిరెడ్డి లింగారెడ్డి నాగేండ్ల కృష్ణ రెడ్డి సోమిరెడ్డి పిట్టల కృష్ణ రాపోలు సోమయ్య అనుముల శ్రీను అంజి షేక్ సుభాని ఇరిగి గంగయ్య రామయ్య మహేశ్వరం రాంబాబు ఈగల యల్లయ్య భాస్కర్ రెడ్డి సీతారాములు వాసు నల్లబోతు సైదులు పరిసర ప్రాంత ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది ఉత్సవాన్ని పంతంగి గ్రామంలో ఘనంగా నిర్వహించిన గ్రామ బిజెపి నాయకులు

**ఉగాది పచ్చడి గ్రామ ప్రజలకు పంపిణీ మరియు నూతన ఉగాది క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన గ్రామ బిజెపి నాయకులు**



**చౌటుప్పల్ వెలుతురు మార్చి 19:**
శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది ఉత్సవాన్ని పంతంగి గ్రామంలో ఘనంగా నిర్వహించడమైనది అనంతరం ఉగాది పచ్చడి గ్రామ ప్రజలకు పంపిణీ చేయనైనది నూతన ఉగాది క్యాలెండర్ ఆవిష్కరణ చేసి శ్రీ హరాభవ నామ సంవత్సరం లో ప్రజలంతా సుఖశాంతులతో - ఆయురారోగ్యా లతో



రైతులు రెట్టింపు ఆదాయంతో ఉండాలని దేవుడిని ప్రార్థించమైనది ఈ కార్యక్రమంలో పోలింగ్ బూత్ అధ్యక్షులు నాటి శివ తూర్పునూరు దయాకర్ మిరియాల సంతోష్ ఉప సర్పంచ్ బోయ సదానందం వార్డు సభ్యులు సప్పిడి లింగారెడ్డి గుండె పురం నరేష్ బండ శేఖర్ బాతరాజు వెంకటేష్ మరియు దూడల బిక్షం గౌడ్ బతరాజు సత్యం చినుకుని మల్లేశం దిండు భాస్కర్ కడగంచి తిరుమలేష్ పల్చశీ నాగరాజు సప్పిడి రామకృష్ణారెడ్డి సప్పిడి మల్లారెడ్డి అనగంటి శ్రీకాంత్ పల్లె వెంకటేష్ శ్యామల మహేష్ బొంగు రాజేష్ అంతటి రాజేష్ తుర్కపల్లి బాలరాజు ఆనగంటి లింగస్వామి పర్వతం శివ గుండె పురం నరేష్ రేఖ వెంకటేష్ అంతటి కార్తీక్ బాతురాజు బన్నీ అంతటి వంశీ ఆనగంటి వంశీ తదితరులు పాల్గొన్నారు

## డిసిసి ప్రధాన కార్యదర్శిగా నియమితులైన తిమ్మాపురం మహేందర్ రెడ్డి.



**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 19:**
మండలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్రెడ్డి యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. గురువారం టీపీసీసీ అధ్యక్షుడు బి.మహేష్ కుమార్ గౌడ్ ప్రకటించిన డిసిసి కమిటీలో తిమ్మాపురం మహేందర్ రెడ్డికి ప్రధాన కార్యదర్శి గా అవకాశం దక్కింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికై కృషి చేస్తానని తెలిపారు. నియామకానికి సహకరించిన ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి,ఎమ్మెల్యేలు వేముల వీరేశం,బీర్ల ఐలయ్య,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి,జిల్లా నాయకుడు గంగుల వెంకట్ రాజిరెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు.

## జానపద పాటలతో మానసిక విల్లాసం కవి, గాయకుడు గడ్డం శ్రీను






**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 19:**
నల్లగొండ మండలం దోమలపల్లి గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు కవి,గాయకుడు గడ్డం శ్రీను రాసిన "వీడేమీ పోరడమ్మో" జానపద పాట పోస్టర్ ను బుధవారం నల్లగొండ డి.ఎస్.పి కె. శివరాంరెడ్డి ఆవిష్కరించారు. తను మాట్లాడుతూ జానపద పాటలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాటకు చక్కని గాత్రాన్ని అందించిన సింగర్ పద్మ, కెమెరామెన్ కరుణాకర్, ఫోటోగ్రాఫర్ శంకర్, అఖిల్ గడ్డం సత్యం, చొల్లేటి రాజు పాల్గొన్నారు.

https://epaper.velthuru.com

నల్గొండ వెలుతురు

# మోత్కూరులో విన్నూత్న రీతిలో ఉగాది వేడుకలు

**- బోనాలు, బైక్ విన్యాసాలు, ఎడ్ల బండ్ల ప్రదర్శన లు**

**- అంబరాలన్నాంటిన ఉగాది సంబరాలు**



**మోత్కూరు, మార్చి 19 (వెలుతురు న్యూస్ ):**
ఉగాది పండగ అనగానే షడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడి , మామిడి తోరణాలు, పంచాంగం శ్రవణం గుర్తుకొస్తాయి. కానీ యాదాద్రి భువనగిరి జిల్లాలోని మోత్కూరు మున్సిపాలిటీ లో మాత్రం ఉగాది పండుగను అందుకు భిన్నంగా ప్రత్యేకంగా జరుపుకుంటారు. తెలుగు రాష్ట్రాల్లోనే ఎక్కడ లేని విధంగా ఇక్కడి ప్రజలు తూర్పు ముత్యాలమ్మ ,పడమటి ముత్యాలమ్మ లకు బోనాలతో నైవేద్యం, స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బోనాల చుట్టూ ఎడ్లబండ్ల ప్రధక్షనలు , యువకులు బైక్ విన్యాసాలు, ట్రాక్టర్లు, వివిధ వాహనాలతో ఆ పాఠశాల ప్రాంగణమంతా ప్రదర్శనలు చేస్తారు. ఈ సాంప్రదాయం సుమారు వందేళ్ళ క్రితం ఇక్కడ ప్రజలకు కలరా మసూచి వచ్చి సకాలంలో ఆ వ్యాధులు తగ్గకపోవడం , ఈ వ్యాధులు వ్యాపించి ఎక్కువగా మరణాలు చోటు చేసుకోవడంతో అప్పటి పెద్ద మనుషులు ముత్యాలమ్మ దేవతకు శాంతి నెలకొలపాలని ఉగాది వేడుకలకు బోనాలు సమర్పించడంతో ఆ వ్యాధులు తగ్గుముఖం పట్టడంతో ఆనాటి నుండి నేటి వరకు బోనాలు, ఎడ్లబండ్ల ప్రదర్శనలు నిర్వహిస్తూ వస్తున్నారు.

# జహీరాబాద్‌లో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పంచాంగ శ్రవణం

**- కోలాటంతో ఉగాది వేడుకలు...**



**జహీరాబాద్ వెలుతురు మార్చి 19:**



పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లోని పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జహీరాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు గడ్డం జనార్ధన్ ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం స్థానిక వేద పండితులు వేణు పంతులు పంచాంగ శ్రవణం చేపట్టి, కొత్త సంవత్సరానికి సంబంధించిన విశేషాలను వివరించారు. ఈ సందర్భంగా రాశుల వారీగా ఆదాయ–వ్యయాలను వివరిస్తూ పద్మశాలీ సభ్యుల సందేహాలను నివృత్తి చేశారు. సంవత్సర ఆరంభంలో ధరల పెరుగుదల ఉండే అవకాశమున్నప్పటికీ, మధ్య కాలంలో పరిస్థితులు మెరుగుపడతాయని పంచాంగంలో పేర్కొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన సభ్యులు కొత్త సంవత్సరాన్ని ఆనందోత్సాహాలతో స్వాగతించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి పద్మ రమేశ్, ఉపాధ్యక్షులు దండి విఠల్, కనుకుంట్ల నర్సిములు, సలహాదారులు దోమల పండరి, పండాల ప్రభు, దార మధు, జట్ల శివకుమార్, సభ్యులు ఎన్నం రఘు, సగ్గం చంద్రశేఖర్, శివరాం రమేశ్, ఇంజమూరి మల్లేశం, నామాల సునీల్, బత్తుల స్వప్నిల్, మరెల్లి వెంకటయ్య, మధు, సుధీర్ బండారి, విఠల్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం పద్మశాలి యువతీ యువకులు ఉగాది సందర్భంగా కోలాటం కార్యక్రమం నిర్వహించగా, కార్యక్రమం కన్నుల పండుగగా సాగి అందరినీ ఆకట్టుకుంది.

# హైదరాబాదులో శుక్రవారం ట్రాఫిక్ ఆంక్షలు



**హైదరాబాద్ వెలుతురు మార్చి 19:**
పవిత్ర రంజాన్ మాసంలో చివరి శుక్రవారం జరుపుకునే జమ్మాత్–ఉల్–విదా ప్రార్థనల సందర్భంగా హైదరాబాద్ పోలీసులు నగరంలో భారీ ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. శుక్రవారం (మార్చి 20) చారిత్రాత్మక మక్కా మసీదుతో పాటు సికింద్రాబాద్‌లోని జామా మసీదు పరిసర ప్రాంతాల్లో వాహనాల రాకపోకలను నియంత్రించనున్నట్లు ప్రకటించారు. వివరాల ప్రకారం, చార్మినార్ చుట్టుపక్కల ప్రాంతాల్లో శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు అన్ని రకాల వాహనాల రాకపోకలను నిలిపివేయనున్నారు. చార్మినార్ నుంచి మదీనా, ముర్గీ చౌక్, శాలిబండ వైపు వెళ్లే ప్రధాన రహదారులను పూర్తిగా మూసివేస్తున్నట్లు జాయింట్ పోలీస్ కమిషనర్ తెలిపారు. నయాపూల్ నుంచి చార్మినార్ వైపు వచ్చే ట్రాఫిక్‌ను మదీనా జంక్షన్ వద్ద సిటీ కాలేజీ వైపు మళ్లిస్తారు. శాలిబండ, నాగులచింత వైపు నుంచి వచ్చే వాహనాలను హిమ్మత్‌పురా జంక్షన్ వద్ద హరిబౌలి వైపు పంపిస్తారు. చౌక్ మైదాన్ ఖాన్ నుంచి చార్మినార్ వైపు వచ్చే ట్రాఫిక్‌ను కోట్లా అలీజా వైపు మళ్లిస్తారు. ఈ ఆంక్షల నేపథ్యంలో ఆర్టీసీ బస్సులను అఫ్జల్‌గంజ్ బస్టాప్ వద్దే నిలిపివేయనున్నారు. ప్రార్థనల కోసం వచ్చే భక్తుల సౌకర్యార్థం సౌత్ జోన్ పరిధిలో ఆరు చోట్ల ప్రత్యేక పార్కింగ్ సౌకర్యం కల్పించారు. అదేవిధంగా, సికింద్రాబాద్‌లోని జామా మసీదు వద్ద కూడా ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉంటాయి. సుభాష్ రోడ్డును మూసివేసి, రాణిగంజ్, ప్యారడైజ్ వైపు ట్రాఫిక్‌ను మళ్లిస్తారు. జమ్మాత్–ఉల్–విదా సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ఐచ్ఛిక సెలవు ప్రకటించింది. ప్రయాణికులు ఈ మార్పులను గమనించి, ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్లాలని పోలీసులు సూచించారు.

# సిపిఎం నిరవధిక నిరాహార దీక్షలకు మద్దతుగా నిలబడిన ప్రజా సంఘాలకు ధన్యవాదాలు

**- ఆసుపత్రికి నిధులు కేటాయించకుంటే మరో పోరాటానికి సిద్ధం కావాలి.**

**- ఆర్డీఓ హామీతో దీక్షలు విరమణ సిపిఎం**




**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 19:**
ప్రభుత్వ ఆసుపత్రిని పొందపడకలుగా మార్చి బడ్జెట్లో నిధులు కేటాయించాలని సిపిఎం చేపట్టిన నిరవధిక నిరాహార దీక్షలకు సంఘీభావం తెలిపి మద్దతుగా నిలబడిన వారందరికీ ధన్యవాదాలు అని, ఆసుపత్రి సాధన కోసం జరిగే భవిష్యత్తు పోరాటంలో ఇదే రకంగా రాజకీయాలకతీతంగా అందరూ ఏకం కావాలని, ప్రజారోగ్యం కోసం పోరాటం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం తెలిపారు. గత దశాబ్దాలుగా ప్రజలు ఎదుర్కొంటున్న తీవ్రమైన సమస్య ఆసుపత్రిలో మౌలిక వసతులు కల్పించాలని,వంద పడకలుగా ఏర్పాటు చేయాలని సిపిఎం మూడు రోజులపాటు చేపట్టిన నిరవధిక నిరాహార దీక్షకు అన్ని వర్గాల ప్రజలు, ప్రజాసంఘాలు, వ్యాపార సంస్థలు, ఉద్యోగస్తులు, జర్నలిస్టులు, విద్యార్థులు, మహిళలు, కార్మికులు మద్దతు ఇచ్చాయని, సిపిఎం నిరవధిక నిరాహార దీక్షల జయప్రదం కోసం కృషి చేశాయని తెలిపారు. నిరవధిక నిరాహార దీక్షలకు స్పందించిన రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహా, స్థానిక శాసనసభ్యులు వేముల వీరేశం చొరవతో స్థానిక ఆర్డిఓ శేఖర్ రెడ్డి దీక్ష శిబిరం వద్దకు వచ్చి ఆసుపత్రి నిర్మాణం కోసం ప్రభుత్వం దృష్టి కేంద్రీకరిస్తుందని, వంద పడకల ఆసుపత్రి కోసం కృషి చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామన్నారని తనకు స్వయంగా శాసనసభ్యులు ఫోన్ చేసి వెళ్ళమని చెప్పారని చెప్పడంతో దీక్షలు విరమింప చేయడం జరిగిందని. ఇచ్చిన హామీ ప్రకారం ప్రభుత్వం వెంటనే చొరవ చూపాలని లేనిపక్షంలో రెండు నెలల తర్వాత దశలవారీగా ప్రజలందరినీ కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళనను ముమ్మరం చేస్తామని అన్నారు. వంద పడకల ఆసుపత్రి నిర్మాణం జరిగితే సుమారుగా లక్ష మందికి మెరుగైన వైద్యం వందే అవకాశం ఉందని దీనిపై ప్రభుత్వం శ్రద్ధ పెట్టాలని పేదలకు నాణ్యమైన వైద్యం అందించాలని కోరారు. మూడు రోజులపాటు కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేసిన ప్రజాసంఘాలకు వివిధ రాజకీయ పక్షాలకు అందరికీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూరెళ్ళ నరసింహాచారి, కందుల హనుమంతు,మండల కమిటి సభ్యులు గోరిగె సోములు, నాకటి ఉపేందర్, వేముల సైదులు, శానగొండ రాము తదితరులు పాల్గొన్నారు.

# త్వరగా నిర్ణయం తీసుకోవాలి

**- కవిత పార్టీపై ఈసీకి ఢిల్లీ హైకోర్టు కీలక సూచన**



**హైదరాబాద్ వెలుతురు మార్చి 19:**
తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పార్టీపై త్వరగా నిర్ణయం తీసుకోవాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఢిల్లీ హైకోర్టు ఆదేశించింది. తెలంగాణ ప్రజా జాగృతి పేరిట రాజకీయ పార్టీని తెలుగు సంవత్సరాది ఉగాది రోజున ప్రకటించాలని కవిత భావించారు. అయితే ఈ పార్టీ రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ ఏడాది జనవరిలో కవిత తన కొత్త పార్టీ రిజిస్ట్రేషన్ కోసం ఈసీ వద్ద దరఖాస్తు చేసుకున్నారు. ఈసీ నుంచి స్పందన రాకపోవడంతో ఆమె కొద్దిరోజుల క్రితం ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. తన పార్టీ రిజిస్ట్రేషన్‌కు సంబంధించి ఈసీ నిర్ణయం తీసుకోవడంలో జాప్యం జరుగుతోందని ఆమె తన పిటిషన్‌లో పేర్కొన్నారు. కవిత పిటిషన్‌పై ఈరోజు ఢిల్లీ హైకోర్టులో విచారణ జరిగింది. 'తెలంగాణ ప్రజా జాగృతి'పై త్వరగా నిర్ణయం తీసుకోవాలని ఈసీకి హైకోర్టు సూచించింది. కవిత దరఖాస్తులో లోపాలు ఉన్నాయని గతంలో కోర్టుకు ఎన్నికల కమిషన్ తెలిపింది. అయితే ఈ లోపాలను సరిచేసినట్లు కవిత తరఫు న్యాయవాదులు హైకోర్టుకు తెలిపారు. సాంకేతిక తప్పులను సరిచేసి ఈసీకి మళ్లీ దరఖాస్తు చేశామని కోర్టు దృష్టికి తీసుకువెళ్లారు. ఈ వాదనలను పరిగణనలోకి తీసుకున్న హైకోర్టు, కవిత పార్టీపై త్వరగా నిర్ణయం తీసుకోవాలని సూచించింది. ఇందుకు ఈసీ అంగీకరించడంతో కోర్టు విచారణను ముగించింది.

# ఇండియన్ మూవీస్‌కు గ్లోబల్ హబ్‌గా హైదరబాద్‌ను తీర్చిదిద్దబోతున్నాం

**- సీఎం రేవంత్ రెడ్డి**



**హైదరాబాద్ వెలుతురు మార్చి 19:**
గద్దర్ అవార్డుల వేడుకలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. చాలా మంది సినీ ప్రముఖులు సినీ అభిమానులు అందరూ పాల్గొని.. ఉగాది సంబరాలు జరుపుకనే సందర్భంగా.. తెలంగాణ ప్రభుత్వం తరుపున గద్దర్ ఫిలిం అవార్డ్స్ ఇవ్వటం.. మన బాధ్యతగా తెలంగాణ ప్రభుత్వం గుర్తించింది. దేశవ్యాప్తంగా సినీ పరిశ్రమకు హైదరాబాద్ ఓ కేంద్రంగా రాణించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఎన్టీఆర్, ఏఎన్నార్, రామానాయుడు, కృష్ణ గారు అప్పట్లో తెలుగు పరిశ్రమ హైదరాబాద్‌కు రావడానికి వాళ్లు తీవ్రమైన కృషి చేసి రామోజీరావుగారు ఫిలిం సిటీ నిర్మించి ఇక్కడే పరిశ్రమ చిరస్థాయిగా ఉండేలా చేశారు. ప్రభాకర్ రెడ్డిగారు తన సొంత స్థలాన్ని కార్మికుల కోసం దానం చేశారు. దాసరి గారు సినీ పరిశ్రమ పెద్దగా అందరి సమస్యలు పరిష్కరిస్తూ ఇండస్ట్రీ ఇక్కడే ఉండేలా కృషి చేశారు. ఈ రోజు ఇండియన్ మూవీస్‌కు గ్లోబల్ హబ్‌గా హైదరబాద్‌ను తీర్చిదిద్దబోతున్నాం.. రెండో సంవత్సరం గద్దర్ అవార్డ్స్ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళుతున్నాం.. నాగచైతన్య, రష్మిక లాంటి వాళ్లు హిస్టరీ క్రియేట్ చేయబోతున్నారు. వాళ్లను ఎంకరేజ్ చేయడానికి వచ్చిన సీనియర్స్ అందరినీ అభినందిస్తున్నాను. ఈ రోజు జపాన్, కొరియా లాంటి దేశాల్లో ఫిలిం ఇండస్ట్రీకి ప్రభుత్వాలు ఎంతో చేస్తున్నాయి.. అదే తరహాలో మన ఇండస్ట్రీని కూడా అభివృద్ధి చేయాలని మా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఎన్నో రకాల సాంకేతిక పరమైన అభివృద్ధిని సినిమా పరంగా హైదరాబాద్‌లో ఏర్పాటు చేశాం. ప్రపంచ సినీ పరిశ్రమకు హైదరాబాద్ హబ్‌గా మార్చేందుకు సినిమాలను ప్రోత్సహించేందుకు సినిమాలను ఇక్కడ నిర్మించాలనుకుంటే సింగిల్ విండో పద్ధతిలో అన్ని అనుమతులు ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. అన్ని అనుమతులు ఆన్‌లైన్ ద్వారానే తీసుకునేలా ప్లాట్ ఫామ్ క్రియేట్ చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కగారికి సూచిస్తున్నా.. గద్దర్.. ప్రజాయుద్ధనౌకడ సామాజిక రుగ్మతల మీద పోరాటం చేసిన వ్యక్తి. గద్దర్ గారిని తొలిసారి తెర మీద చూపించిన నిర్మాత కూడా ఇక్కడే ఉన్నారు. గద్దర్ ప్రభావం మొదటి తెలంగాణ ఉద్యమం, నక్సల్‌బరి ఉద్యమాల్లో గొంతుకగా నిలిబడ్డారు. గద్దర్ ఒక స్ఫూర్తి.. ఆయన స్ఫూర్తితోనే సామాజిక రుగ్మతల మీద పోరాటటం చేసేందుకు సినిమాను ఓ వెపన్ వాడాలని ఈ అవార్డ్స్ ఇస్తున్నాం. ఫిలిం ఇండస్ట్రీ సామాజిక సమస్య మీద పోరాటానికి తోడ్పడాలని మేం భావిస్తున్నాం.. హైదరాబాద్ సేఫెస్ట్ ప్లేస్ ఇన్ ద ఎర్త్ . దుబాయ్‌లో కాదు హైదరాబాద్‌లో ఇన్వెస్ట్ చేయండి.. మీ ఇన్వెస్ట్‌మెంట్స్ కి మా ప్రభుత్వం అష్యూరెన్స్ ఇస్తుంది.

# నిప్పుల వర్షం కురవాల్సిన మిడ్ మార్చి.. వేసవిలో వడగండ్ల వర్షం ఎందుకో తెలుసా?

**హైదరాబాద్ వెలుతురు మార్చి 19:**
మార్చి 2026 రెండవ, మూడో వారాల్లో తెలంగాణలో అసాధారణ వర్షాలు, ఉరుములు, మెరుపులు, వడగళ్లు పడ్డాయి. వికారాబాద్ జిల్లా పరిగి మండలం ఇబ్రహీంపూర్, గడిసింగపూర్ ప్రాంతాల్లో కూడా భారీ వర్షం, వడగళ్ల వాన నమోదయ్యాయి. మరో నాలుగు రోజులు రాష్ట్రవ్యాప్తంగా వానలే వానలు అంటోంది వాతావరణ శాఖ. వడగళ్ల వానలతో అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. ఇక మార్చి 16 నుంచి 19 వరకు కురిసిన వర్షాలకు వికారాబాద్, సంగారెడ్డి, రంగారెడ్డి జిల్లాల్లో తీవ్ర వడగళ్లు, ఈదురు గాలులు బీభత్సం సృష్టించాయి. ఇప్పటికే కురుస్తున్న వర్షాలతో కొన్ని జిల్లాల్లో రైతులు నష్టపోతున్నారు. ఉపరితల ఆవర్తనం ప్రభావంతో తెలంగాణ రాష్ట్రంలో వర్షాలు కురుస్తున్నాయి. రానున్న రోజులకు యెల్లో అలర్ట్ జారీ చేసింది వాతావరణ శాఖ. ఖమ్మం, వికారాబాద్, రంగారెడ్డి, వనపర్తిలో ఇప్పటికే వర్షాలు కురుస్తుండగా.. సంగారెడ్డి, కామారెడ్డి, ములుగు, నాగర్ కర్నూలు, సిరిసిల్ల జిల్లాల్లో భారీ వర్షం కురిసే అవకాశం ఉందంటున్నారు అధికారులు. ఉరుములు, మెరుపులతో కూడిన వడగండ్ల వానలు కురుస్తాయని.. అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. సిద్దిపేట, కామారెడ్డి జిల్లాల్లో ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు, వడగండ్ల వానలు పడే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. అలాగే 40–50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశాలు కూడా ఉన్నాయంటోంది. ఆ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. మిగతా జిల్లాల్లో ఉరుములతో కూడిన మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలున్నాయంటోంది. క్యుములస్ మేఘాలు చల్లని పొడి మేఘలు లాంటివి తక్కువ



ఎత్తులో ఏర్పడతాయని అధికారులు తెలిపారు. అయితే క్యుములోనింబస్ మేఘాలు ఎత్తైనవి. బలమైన ఎగసిన గాలులతో ఏర్పడి భారీ వర్షాలు, వడగళ్లు, ఉరుములు, మెరుపులు తీసుకొస్తాయి. ఈ మేఘాల్లో నీటి బిందువులు మంచు రూపంలో మారి వడగళ్లుగా పడతాయి. ముఖ్యంగా ఎండాకాలంలో భూమి ఆగ్నేయ గాలులు వేడెక్కిస్తాయి. తక్కువ స్థాయి మాన్సూన్ ప్రవాహాలు బెంగాల్ ఖాడీ నుంచి తేలికపాటి తడితో కలిసి క్యుములోనింబస్ మేఘాలు ఏర్పరుస్తాయి. ఉష్ణోగ్రతలు 36–40ళీసెల్సియస్ ఉన్నప్పుడు ఈ మేఘాలు తీవ్రమైన వడగాల్పులు, వడగళ్లు ఏర్పడతాయి. తెలంగాణలో మార్చి నెలలో ఇలాంటివి సాధారణం. ఈ వర్షాల వల్ల వికారాబాద్‌తో పాటు సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట్‌లో వర్షాలు కురుస్తున్నాయి. అకాల వర్షాలు రైతులకు కడగండ్లు మిగులుస్తున్నాయి. ముఖ్యంగా జొన్న, చెరుకు పంటలకు తీవ్రంగా నష్టం వాటిల్లితోంది. మరోవైపు తెలంగాణ వ్యాప్తంగా ఉష్ణోగ్రతలు 36ళీసెల్సియస్ కంటే తగ్గాయి. మరో మార్చి 20 వరకు వాతావరణ శాఖ ప్రత్యేక అలర్ట్‌లు జారీ చేసింది. మార్చి 20 నుంచి క్రమంగా ఎండలు పెరిగే అవకాశం ఉందని . అయితే ఇక తేడాది కంటే ఈ ఏడాది ఎండల తీవ్రత మరి ఎక్కువగా ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

# కొత్తగూడెం జిల్లాలో రూ.52 లక్షల విలువైన గంజాయి పట్టివేత

**కొత్తగూడెం వెలుతురు మార్చి 19:**
తెలంగాణ పోలీసులు రూ.52 లక్షల విలువైన గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండల కేంద్రంలో పోలీసులు భారీ మొత్తంలో గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ ముఠాకు చెందిన పలువురిని అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, వాహనాల్లో తనిఖీలు నిర్వహిస్తున్న క్రమంలో సుమారు 105.54 కిలోల గంజాయిని కార్లలో గుర్తించారు. వాహనంలో గంజాయి తరలిస్తున్నరనే పక్కా సమాచారంతో జూలూరుపాడు పోలీసులు, సీసీఎస్ సిబ్బంది సంయుక్తంగా జరిపిన తనిఖీల్లో రెండు కార్లలో గంజాయి పట్టుబడింది. టీఎస్11 ఈఆర్ 6312, టీఎస్07 జేవై 3959 అనే నెంబర్లతో కూడిన రెండు కార్లను పోలీసులు ఆపారు. ఆ కార్లలో సోదాలు చేయగా దాచి ఉంచిన 52 గంజాయి ప్యాకెట్లు బయటపడ్డాయి. కార్లలో గంజాయిని తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు వారిని విచారించారు. ఆంధ్రప్రదేశ్‌లోని కలిమెల, డొంకరాయి ప్రాంతాల నుంచి గంజాయిని కొనుగోలు చేసినట్లు వారు పోలీసులకు తెలిపారు. ఈ గంజాయిని భద్రాచలం, పాల్వంచ, కొత్తగూడెం మీదుగా హైదరాబాద్‌కు తరలించి విక్రయించాలని ప్రయత్నించినట్లు తెలిపారు. అరెస్టైన ముగ్గురిని నల్గొండ జిల్లాకు చెందిన శివాకర్ ప్రమోద్ కుమార్ (35), బైరెడ్డి భార్గవ్ (30), రంగారెడ్డి జిల్లా వనస్థలిపురంకు చెందిన అందేకర్ శ్రీనివాస్ (40)లుగా గుర్తించారు. వీరిని అరెస్టు చేసిన పోలీసులు రెండు కార్లు, నాలుగు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. అభి, లక్ష్మణ్, ఫరూక్ అనే ముగ్గురు నిందితులు పరారీలో ఉన్నారు.

# తెలంగాణ అసెంబ్లీ, మండలిలో ప్రభుత్వ విప్‌ల నియామకం

**హైదరాబాద్ వెలుతురు మార్చి 19:**
తెలంగాణ శాసనమండలిలో కాంగ్రెస్ ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్, బల్మూరి వెంకట్‌లను రాష్ట్ర ప్రభుత్వం విప్‌లుగా నియమించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణరావు ఉత్తర్వులు జారీ చేశారు. తక్షణమే ఈ ఉత్తర్వులు అమల్లోకి వస్తాయని తెలిపారు. ఇక, అసెంబ్లీ విప్‌లుగా ముగ్గురు ఎమ్మెల్యేలను నియమించారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. విప్‌లుగా పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఉన్నారు.

# మల్లన్నసాగర్ ప్రధాన కాలువకు దుబ్బాక సమీపంలో గండి



**సిద్దిపేట వెలుతురు మార్చి 19:**
సిద్దిపేట జిల్లాలోని మల్లన్నసాగర్ ప్రధాన కాలువకు గండిపడింది. దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని చెల్లాపూర్ గ్రామ సమీపంలో ఈ కాలువకు గండిపడింది. ఈ కాలువ మల్లన్నసాగర్ నుంచి దుబ్బాక ప్రాంతానికి నీరు అందిస్తుంది. కాలువకు గండిపడటంతో నీరు వృథాగా చెల్లాపూర్ కందూరు చెరువులోకి వెళుతోంది. సాగర్‌కు గండి పడటంతో కాలువ కింద పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. గండిపడిన ప్రాంతాన్ని నీటిపారుదల శాఖ అధికారులు పరిశీలించారు. అధికారులను కలిసిన రైతులు, కాలువకు త్వరగా మరమ్మతులు చేయాలని లేదంటే పంటలు ఎండిపోతాయని విజ్ఞప్తి చేశారు. కాలువను సాధ్యమైనంత తొందరగా బాగుచేసి నీటి సరఫరాను పునరుద్ధరిస్తామని అధికారులు రైతులకు హామీ ఇచ్చారు. మల్లన్న సాగర్ నుంచి వచ్చే కెనాల్ కాలువ లైనింగ్ పనుల్లో క్వాలిటీ లేకపోవడం వల్ల కాల్వకు గండిపడిందని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు.